

7 లో

# మంచిర్యాలలో కుంభవృష్టి, అకాల వర్షం

భారీ వర్షంతో ఇబ్బందులు పడ్డ ప్రజలు, వాహనదారులు




# ప్రజాజ్యోతి

## ఆదిలాబాద్

## మంచిర్యాల-కుమరం భీం-నిర్మల్

బుధవారం 5-11-2025 | పేజీలు: 16


- జాగృతిని బలోపేతం చేసి ప్రజల సమస్యలు తీర్చేపని చే స్తాం
- నాలుగు నెలల పాటు ప్రజలతో మమేకమైన తర్వాత నిర్ణయం తీసుకుంటాం
- ఎక్కడికి వెళ్లిన సరే సమస్యలు స్వాగతం పలుకుతున్నాయి
- వాటిలో నాలుగు సమస్యలు పరిష్కారం చేసినా మా జన్మ ధన్య మైనట్లే
- ఆదిలాబాద్ జిల్లాలో చాలా స మస్యలు మాదృష్టికివచ్చాయి
- అధికారులు, పాలకులు పట్టిం చు కుంటే పత్తి రైతుల సమస్య తీరుతుంది
- వాటి పరిష్కారానికి మా వంతు ప్రయత్నం చేస్తాం
- తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత




# సామాజిక తెలంగాణ సాధన యే మా లక్ష్యం



### మా అజెండా నచ్చిన వారికి, నచ్చని వారి కూడా స్వాగతం

**ఆదిలాబాద్ బ్యూరో, నవంబర్ 4, (ప్రజా జ్యోతి)**

తెలంగాణ జాగృతి జనం బాట కార్యక్రమంలో ఆదిలాబాద్ నా లు గో జిల్లా, 33 జిల్లాల్లో ప్రజలను కలిసి వారి సమస్యలు తె లుసుకునేందుకే ఈకార్యకమం ప్రారంభించడం జరిగిందని, ప్రజల సమస్యలను మీడియా ద్వారా ప్రభుత్వ దృష్టికి తీసుకె ళ్లి పరిష్కారానికి ప్రయ త్నిస్తా మని తెలంగాణ జాగృతి అధ్య క్షురాలు మాజీ ఎమ్మెల్సీ కవిత అన్నారు. తాము ఎక్కడికి వెళ్లినా సమస్యలు వెల్‌కం చేస్తున్నాయని పేర్కొన్నారు.

2 లో

# గంజాయి సరఫరా, అమ్మకానికి పాల్పడితే చట్టప్రకారం కఠిన చర్యలు

- జిల్లా ఎస్పి అఖిల్ మహాజన్
- గంజాయి , సరఫరా అమ్మకాని కి పాల్పడిన నిందితురాలికి10 సంవత్సరాల జైలు శిక్ష, రూ.1,00,000(లక్ష) జరిమాన
- కీలక తీర్పును వెలువరించిన ఒకటవ ఆదనపు జిల్లా జడ్జి శివ రామ్ ప్రసాద్
- స్కూటీ డిక్కీలో 28 కిలోల గంజాయి తరలిస్తూ పట్టుబడ్డ నిందితురాలు



# నిర్మల్ మెప్మాలో మాయ లేడి.?

లక్షలు దోచి...మహిళా సంఘాలను ముంచి...

ఆ పై అధికారులతో వాగ్వాదం



12 లో

# సామాజిక తెలంగాణ సాధన యే మా లక్ష్యం

(మొదటి పేజీ తరువాయి)

జనం బాట కార్యక్రమంలో భాగంగా కల్వకుంట్ల కవిత సోమవారం ఆదిలాబాద్ ప్రాంతంలో పర్య టించారు. అదిలాబాద్ ప్రాం తంలో ఉన్న చనాక కొరట ప్రా జెక్టును సందర్శించారు. అనం తరం జైనథ్ లక్ష్మీనారాయణ స్వామి ఆలయాన్ని సందర్శిం చారు.అనంతరం జిల్లా కేంద్రం లోని పత్తి మార్కెట్ యార్డ్ ను సందర్శించి రైతులు ఎదుర్కొం టున్న సమస్యలను తెలుసుకు న్నారు. అనంతరం రాత్రి కొము రం భీం కాలనీ సందర్శించి అ క్కడ ఆదివాసి గిరిజనులు ఎ దుర్కొంటున్న సమస్యలను తె లుసుకున్నారు. సోమవారం ఆదిలాబాద్ లోనే బస చేసిన కవిత మంగళవారం స్థానికంగా ఏర్పాటు చేసిన విలేకరుల స మావేశంలో ఆమెమాట్లాడారు. తెలంగాణలో అన్ని సమస్యలకు రాష్ట్రమొక్కటే పరిష్కారం అనుకున్నామని కానీ రాష్ట్రం వచ్చాక కొన్ని సమస్యలు పరి ష్కరించుకున్నామని, కొన్ని సమస్యలకు శాశ్వత పరి ష్కా రం చేసుకున్నామన్నారు. ఇంకా పరిష్కరంకానీ సమస్యలు కూ డా చాలా ఉన్నాయని అన్నా రు. వాటి గురించి ప్రజల వద్దకే వెళ్లి తెలుసు కుంటామని, స మస్యలను అర్థం చేసుకుం టా మని అన్నారు. తాను 20 ఏళ్లుగా ప్రజా జీవితంలో ఉన్నానని, ఫీల్డ్‌లో ఎంత పెద్ద ఎత్తున ప్రజలకు వద్దకు వెళ్తే అంత క్లా రిటీ వస్తుందని అన్నారు. సో మవారం ఆదిలాబాద్ లో ని మార్కెట్ యార్డులో పత్తి రైతుల పరిస్థితి చూస్తే చాలా బాధ అనిపించిందని అన్నారు.పత్తి సీజన్ ఉందని, అదే విధంగా మొంథా తుపాను ఎఫెక్ట్ ఉంద ని,ప్రజా ప్రతినిధులకు ముందే తెలుసు కానీ ఎంపీ, ఎమ్మెల్యే సహా ఏ నాయకులు కూడా ముందస్తు జాగ్రత్తలు తీసుకోలే దని అన్నారు. కనీసం జిల్లా క లెక్టర్ అయినా సమస్యను ప్ర భుత్వం ముందు ఉంచి ఒత్తిడి పెంచాల్సిందని అన్నారు. పత్తి తేమ శాతం పెంచి తీసు కోవా లని తాను కలెక్టర్ ని కోరానని చెప్పారు. జూబ్లీహిల్స్ ఎన్నిక ల ప్రచారం మీద ఉన్న శ్రద్ధ ప్ర భుత్వానికి పత్తి రైతుల మీద లేదని అన్నారు. జూబ్లీ హిల్స్ లో రైతులు లేరు కనుక వారిని పట్టించుకోవటం లేదని, ఏదై నా రూరల్ ప్రాంతంలో ఉప ఎ న్నిక వచ్చి ఉంటే రైతుల అన్ని సమస్యలు తీరేవని అన్నారు. వరంగల్ రైతు డిక్లరేషన్ లో మాయ మాటలు చెప్పి కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వ చ్చిందని, కానీ ఈ ప్రభుత్వం లో రైతు సంతోషంగా లేదని, పత్తి, సోయ, వరి, మక్కా ఏ రై తుకు కూడా మంచి జరగటం లేద వాపోయారు. రైతును విస్మరిస్తే రాజ్యం బాగుండదని, రై తుకు అన్యాయం చేయవద్దని అన్నారు. బోనస్ ఇవ్వటం లేదని, రైతు భరోసా ఇస్తామన్నంత ఇవ్వ లేదని, యూరియా లేదని, పైగా కరెంట్ కోతలు, ఇలా అయితే రైతు ఏలా పనిచేసుకో వాలి? అని ప్రశ్నించారు. పత్తి రైతు యార్డ్ లోకి రాగానే తేమ శాతం చూస్తున్నారని, అలా కా కుండా వారు ఆరబె ట్టుకున్న త ర్వాత తేమ శాతం చూడాలని సూచించారు. ఈ విషయంపై కలెక్టర్ తో మాట్లాడితే సమస్య పరిష్కారానికి అంగీకరించారని తెలిపారు. ప్రతిపక్షం మాదిరిగా వాయిస్ తామువినిపిస్తామని, చిన్న సమస్యలైనా పరిష్కారం అవుతున్నాయని అన్నారు. సీ సీఐ ఛైర్మన్ తో కూడా తాను మాట్లాడతానని, కేంద్ర మంత్రి గిరిరాజ్ సింగ్ తో తనకు పరిచ యం ఉందని, వారితో మాట్లా డి పత్తి రైతుకు మేలు చేస్తానని అన్నారు. ఆంధ్రా, తెలంగాణలో తుపాను కారణంగా ప్రత్యేక పరిస్థితులు ఉన్నాయని, వీటి గురించి బీజేపీ ఎంపీ కేంద్రంతో మాట్లాడి పత్తి రైతుకు మేలు చేయాలని అన్నారు.ఆదిలాబాద్ జిల్లాలో చనాఖా కొరటా, కుప్తి ప్రాజెక్ట్‌లు కావాల్సి ఉన్నాయ ని వాటిని పూర్తి చేయాలని అ న్నారు.చనాఖా- కొరాట ప్రాజెక్ట్ ది గమ్మతి కథ అని, మొదట 3 వందల కోట్ల అంచనాలు కాస్త 2 వేల కోట్లు అయ్యాయని అ యినా పనులు పూర్తి కాలేదని, ప్రాజెక్ట్ వ్యయం ఎందుకు పెరి గిందో బీఆర్ఎస్ చెప్పాలి?అని అన్నారు. మహారాష్ట్రలో1500 ఎకరాల భూ సేకరణ ఇంకా జ రగనే లేదని, ప్రాజెక్ట్ నీళ్లు ఓవ ర్ ఫ్లో అవుతే ఇబ్బంది లేకుం డా మహారాష్ట్ర వైపు బండ్ క ట్టారని, కానీ మన వైపు బండ్ కట్టలేదని అన్నారు. మన ప్రజా ప్రతినిధులకు ఇంత చిన్న విష యం పై కూడా శ్రద్ధ లేదని విమ ర్శించారు. చనాఖా, కొరాట ప్రా జెక్ట్ తక్షణమే పూర్తి చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మరో 10 శాతం పనులు పూర్తి చేస్తే 50 వేల ఎకరాలకు నీళ్లు వస్తాయని పాలకులు త్వరగా పూర్తిచేసే ప్రయత్నం చేయాల ని కోరారు.





## వరి సోయా కొనుగోలు కేంద్రం ప్రారంభం

**లక్ష్మణ చాంద, నవంబర్ 4 (ప్రజాజ్యోతి) :** మండలంలోని పీచర గ్రామంలో మంగళవారం రోజున తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ మార్క్ ఫెడ్ ఆధ్వర్యంలో వరి, సోయా కొనుగోలు కేంద్రాన్ని పిఎసిఎస్ చైర్మన్ ఎర్ర రఘునందన్ రెడ్డి, నిర్మల్ మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షులు ఈటల శ్రీనివాస్ ప్రారంభించారు. నాయకులు రైతులతో మాట్లాడుతు ప్రభుత్వం నిర్ణయించిన ఏ గ్రేడ్ వరికి మద్దతు ధర క్వింటాలుకు 2389 రూపాయలు, కామన్ గ్రేడ్ కు 2369 రూపాయలను నిర్ణయించింది. అలాగే సోయాబీన్ పంటకు ప్రభుత్వం నిర్ణయించిన మద్దతు ధర క్వింటాలుకు 5328 రూపాయలు నిర్ణయించారు. కావున రైతులు దళారులను నమ్మవద్దని ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల లోనే తమ ధాన్యాన్ని అమ్ముకోవాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో బొజ్జ అశోక్, మాజీ ఎంపీటీసీలు బుర్రి భూమన్న, తిప్పని రాజేశ్వర్, ఏవో వసంతరావు, ఏఈఓ సుష్మిత, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘ సిబ్బంది, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## అమెరికా నుండి తిరిగి వచ్చిన ఆర్మీ జవాన్ కు ఘన సన్మానం



**లక్ష్మణ చాంద, నవంబర్ 4 (ప్రజా జ్యోతి) :** అమెరికా సైనికులకు శిక్షణ ఇచ్చి వారి నుండి అనేక మెలకువలు నేర్చుకొని స్వగ్రామమైన లక్ష్మణచాందకు తిరిగి వచ్చిన సైనికుడు నిరస పెల్లి నరేష్ ను మంగళవారం రోజున గ్రామస్తులు, నాయకులు శాలువాతో ఘనంగా సన్మానించారు. నిర్మల్ మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షులు ఈటల శ్రీనివాస్ మాట్లాడుతు మన గ్రామానికి చెందిన వ్యక్తి అమెరికా వెల్లి సైనికులకు శిక్షణ ఇవ్వడం మన గ్రామానికి ఎంతో గర్వకారణమన్నారు. ముందు ముందు ఆర్మీగా దేశానికి మంచి సేవలు అందించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు బిక్కు నూరి రాజు, సయ్యద్ సిరాజుద్దీన్, కల్లెడ భూమన్న,సృజన్, ఆడెపు రాజేంద్ర ప్రసాద్, పాల్గొని ఆయనకు అభినందనలు తెలిపారు.

## అమ్మవారి సేవలో కౌట్లా గ్రామ నివాసి సాదు రాం రెడ్డి



**సారంగాపూర్, నవంబర్, 04,ప్రజా జ్యోతి:** మండలంలోని కౌట్ల(బి )గ్రామానికి చెందిన బిజెపి నాయకులు, వ్యాపారి సాధు రాంరెడ్డి అడెల్లి పోచమ్మ ప్రతిష్టాపన కార్యక్రమంలో భాగంగా తనవంతుగా అమ్మవారికి ఏదైనా రూపంలో సేవ చేయాలని. అనుకున్నాడు వెంటనే సారంగాపూర్ లోని అడెల్లి ఆలయ తోరణాద్వారానికి తన సొంత ఖర్చులతో రంగులు వేయించారు ఆయన ఈ సందర్భంగా మాట్లాడుతూ అమ్మవారికి సేవ చేసుకుంటే ఎనలేని భాగ్యం కలుగుతుందని.అడెల్లి పోచమ్మ అమ్మ వారి దయ తో అందరూ సుఖ సంతోషలతో ఉండాలని అన్నారు.

# గంజాయి సరఫరా, అమ్మకాని కి పాల్పడితే చట్టప్రకారం కఠిన చర్యలు

**ఆదిలాబాద్ బ్యూరో, నవంబర్ 4, (ప్రజా జ్యోతి):** గంజాయి సరఫరా,అమ్మకానికి పాల్పడిన నింది తురాలికి 10 సంవత్సరాలు జైలు శిక్షతో పా టు లక్ష రూపాయల జరిమానా విధిస్తూ కీలకతీర్పును ఒకటవ అదనపు జిల్లా జడ్జి డాక్టర్ శివ రాం ప్రసాద్ వెలువరించారు. వివరాలు ఇలా ఉన్నాయి. మో హిని సంతోష్ రాక్రె (33) %ఒ/శీ% సంతోష్, వృత్తి. కూలి నివా సం, మంగ్రు పీర్, సెలు వాషి మ్, మహారాష్ట్ర ఈ శిక్ష విధిం చినట్లు తెలిపారు.ఆదిలాబాద్ జిల్లా గుడిహత్నూర్ పోలీస్ స్టే షన్ పరిధిలో గంజాయి అక్ర మంగా ఒరిస్సా రాష్ట్రం నుండి ఆంధ్రా తెలంగాణా రాష్ట్రాల మీదుగా మహారాష్ట్రకి (వాసి మ్) కు నిందితురాలు తన స్కూటీ డిక్కీలో 28 కిలో ల ఎండిన గంజాయిని నిందిత రాలు తరలిస్తుండగా తేది 29.02. 2024న మాన్కాపూర్ దగ్గర వాహనములు తనఖీ చే సే సమయంలో పట్టుబడ్డది. అప్పటి గుడిహత్నూర్ ఎస్. ఐ సయెద్ ఇమ్రాన్, అప్పటి తహ సీల్దార్ కి సమాచారం ఇచ్చి పో లీస్ బృందంతో కలిసి సంఘట న స్థలంలో పట్టు బడ్డ నిందితు రాలి పై పరిశోధన నిర్వహించా రు. తహసీల్దార్ సమక్షంలో నే రస్తు రాలి వద్ద మొత్తం 28 కి లో గ్రాముల గంజాయి. %వీ. 37:ూజు% 6121 నంబర్ గల స్కూటీ స్వాధీనం చేసుకున్నా రు. నిందుతురాలు ఒరిస్సా రా ష్ట్రం నుండి ఆంధ్రా తెలంగాణా రాష్ట్రాలమీదుగా మహారాష్ట్రా నికి (వాసిమ్) కు నిందితురా లు గంజాయిని అక్రమంగ తర లిస్తుండగా పట్టు బడిందని, ఆమె ఇతరులకు కి అమ్మడా నికి వెళుతుందని విచారణలో తేలింది.మోహిని సంతోష్ రాక్రె నుండి గంజాయి కొనుగోలు చే సి, మహారాష్ట్ర ప్రాంతాల్లో గం జాయి విక్రయించేది. ఈమె పై గతంలో గంజాయి కేసులు న మోదయ్యాయి. ఈ కేసులో నిందితురాలుకు శిక్ష పడేలా కృ షి చేసిన పబ్లిక్ ప్రాసుకుటర్ సంజయ్ కుమార్ వైరాగరే అప్పటి ఇచ్చోడ సర్కిల్ ఇన్స్పె క్టర్ ఈ. భీమేష్, అప్పటి గుడి హత్నూర్ ఎస్. ఐ. ఇమ్రాన్ సి ఎం ఎస్ ఎస్. ఐ.బాళీ, కోర్ట్ సి డిట రవీందర్ రెడ్డి, లైజన్ ఆఫి సర్ జి. పండరి లను జిల్లా ఎ స్పీ శ్రీ అఖిల్ మహాజన్ ఐ. పీ. ఎస్. ప్రత్యేకంగా అభి నందిం చారు.ఈ సందర్భంగా ఎస్పి మాట్లాడుతూ పై కేసులో నింది తురాలి చర్యలు చట్టవిరుద్ధ మైనవే కాకుండా, సమాజానికి హానికరమైనవిగా పరిగణించబ డిందని కావున గంజాయి వం టి మత్తు పదార్థాల పెంపకం, సరఫరా, విక్రయం వంటి అక్ర మ కార్యకలాపాలపై చట్ట ప్రకా రం కఠిన చర్యలు తీసుకుంటా మని, ఇలాంటి నేరాలకు పా ల్పడిన వారెవ్వరూ శిక్ష నుండి తప్పించుకోలేరని తెలిపారు. యువత చెడు అల్లవాట్లకు , ఇటువంటి అక్రమ వ్యాపారాల కు దూరంగా ఉండి, చట్టాన్ని గౌరవించి సమాజ నిర్మాణంలో భాగస్వాములవ్వాలని జిల్లా ఎస్పీ సూచించారు.



# రైతునేస్తం వీడియో సమావేశంలో రైతులకు వ్యవసాయ సంబంధ సందేశం.

**బజార్ హత్నూర్,నవంబర్ 4:-(ప్రజా జ్యోతి)::** బజార్ హత్నూర్ మండలంలోని దేగామ, మోర్కండి, బజార్ హత్నూర్ రైతు వేదికలలో మంగళవారం రోజురైతునేస్తం కార్యక్రమంలో భాగంగా ఉదయం వీడియో సమావేశంలు ఆయా రైతు వేదిక పరిధి రైతుల సౌకర్యం కొరకు ఏర్పాటు చేశారు. వీడియో సందేశం ద్వారా రైతులకు వ్యవసాయ శాస్త్ర వేత్తలు, వ్యవసాయ ఉన్నత అధికారులు వ్యవసాయ సంబంధం గలసూచనలు ఇచ్చారు. రబీ పంటలసాగులోమెలకువలుతెలిపారు.ఈ కార్యక్రమంలో బజార్ హత్నూర్ వ్యవసాయ అధికారి మహ్మద్ సౌద్, వ్యవసాయ విస్తరణ అధికారులు సంతోష్, శ్రీకాంత్, కృష్ణపాల్, సంధ్యలు,పలువురు రైతులు పాల్గొనగా దేగామలోని రైతు వేదిక వీడియో సమావేశం లో వ్యవసాయ విస్తరణ అధికారి భోజన్న ఆ ప్రాంత రైతులు, మోర్కండి రైతు వేదిక వీడియో సమావేశానికి వ్యవసాయ విస్తరణ అధికారి రాజేశ్వర్ రైతులు పాల్గొన్నారు.

# పేద విద్యార్థుల చదువులను ఆపొద్దు!

**-కళాశాలల మనుగడ కోసం వెంటనే బకాయిలు చెల్లించాలి -వాగ్దేవి డీగ్రీ కళాశాల కరస్పాండెంట్ ఎల్కూచి రాజశేఖర్**

**బోథ్, నవంబర్ 4 (ప్రజా జ్యోతి):** గత మూడు సంవత్సరాలుగా ఫీజు రీయింబర్స్‌మెంట్ స్కాలర్‌షిప్‌లు విడుదల కాకపోవడంతో డిగ్రీ కళాశాలలన్నీ అంధకారంలోకి నెట్టబడ్డాయని, ప్రభుత్వం వెంటనే స్పందించి బకాయిలు చెల్లించాలని వాగ్దేవి డిగ్రీ కళాశాల కరస్పాండెంట్ ఎల్కూచి రాజశేఖర్ తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ స్పందన లేకపోవడంతో వేరే దారి లేక ఈ నెల 3వ తేదీ నుంచి నిరవధిక బంద్ పాటిస్తున్నామని ఆయన తెలిపారు. ఫీజు బకాయిలను తక్షణమే విడుదల చేయాలని కోరుతూ మంగళవారం బోథ్ మండల కేంద్రంలోని డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహం వద్ద అధ్యాపకులతో కలిసి ఆయన వినతిపత్రం సమర్పించారు. అనంతరం, అధ్యాపకులతో కలిసి ప్రెస్ మీట్ నిర్వహించి మాట్లాడారు. మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి గారు 2008లో పేద విద్యార్థులు ఉన్నత చదువులు చదవాలనే గొప్ప ఆశయంతో ఈ ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకాన్ని ప్రారంభించారని గుర్తుచేశారు. అయితే, గత మూడేళ్లుగా నిధులు విడుదల కాకపోవడంతో ఈ పథకం లక్ష్యం ఈరోజు పూర్తిగా దెబ్బతింటోందని ఆవేదన వ్యక్తం చేశారు. నిధులు విడుదల కాకపోవడంతో ఇటు కళాశాల యాజమాన్యాలు అటు



విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని రాజశేఖర్ అన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించకపోతే, ఫీజులు కట్టలేని నిస్సహాయ స్థితిలో ఉన్న విద్యార్థులు తమ చదువులను మధ్యలోనే ఆపేసే ప్రమాదం ఉందని పేర్కొన్నారు. తమకు ప్రభుత్వంపై ఎలాంటి దురుద్దేశం లేదని స్పష్టం చేసిన రాజశేఖర్, ప్రభుత్వం తమ బాధ్యతగా చెల్లించాల్సిన బకాయి డబ్బులను విడుదల చేయకపోవడం వల్ల తమ కళాశాలల మనుగడ, అధ్యాపకుల ఉద్యోగాలు ప్రశ్నార్థకంగా మారిపోతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. విద్యార్థుల భవిష్యత్తు కోసం, కళాశాలలను ఆదుకోవడం కోసం ప్రభుత్వం పెండింగ్‌లో ఉన్న బకాయిలన్నింటినీ వెంటనే విడుదల చేయాలని ఆయన



కోరారు. ఈ సందర్భంగా పలువురు అధ్యాపకులు తమ గోడును వెళ్లబోసుకున్నారు. ప్రభుత్వం విద్యార్థుల ఫీజులు చెల్లించకపోవడంతో కళాశాల యాజమాన్యాలు తమకు జీతాలు కూడా ఇవ్వలేని దీన పరిస్థితుల్లో ఉన్నాయని వాపోయారు. బకాయిల విడుదల ఆలస్యమైతే, తామంతా నిరుద్యోగులుగా మారే అవకాశం ఉందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ ఎల్కూచి రాజశేఖర్, యాజమాన్యం సభ్యులు ప్రవీణ్ రెడ్డితో పాటు అధ్యాపకులు ముత్యం సతీష్, కార్తీక్, ఆడెపు ప్రసాద్, రాజేశ్వర్, సురేష్, పండరి, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన ప్రతి గిరిజనులకు సం క్షేమ ఫలాలు అందించాలి

**ఉట్నూర్ సమగ్ర గిరిజన అభి వృద్ధి సంస్థ ఇంచార్జ్ ప్రాజెక్టు అధికారి యువరాజ్ మర్మాట్**

**ఆదిలాబాద్ బ్యూరో నవంబర్ 4, (ప్రజా జ్యోతి):** ఉట్నూర్ గిరిజన అభివృద్ధి సం స్థ పరిధిలోని ప్రతి అర్హులైన గి రిజనులకు ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ పథకాల ఫలాలు అం దే విధంగా అధికారులు సమ న్వయంతో కృషి చేయాలని ఉ ట్నూర్ సమగ్ర గిరిజన అభివృ ద్ధి సంస్థ ఇంచార్జ్ ప్రాజెక్టు అధి కారి యువరాజ్ మర్మాట్ అ న్నారు. ఉట్నూర్ సబ్ కలెక్టర్ గా విధులు నిర్వహిస్తున్న యు వరాజ్ మర్మాట్ సమగ్ర గిరిజన అభివృద్ధి సంస్థ ప్రాజెక్టు అధికా రిగా ఇంచార్జ్ బాధ్యతలు స్వీక రించారు. ఈ సందర్భంగా ఐ టి డి ఎ ఉట్నూర్ వివిధ విభా గాలలో పనిచేస్తున్న శాఖాధి ప తులతో అధికారులతో మాట్లా డుతూ గిరిజనుల సంక్షేమం కో సం ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను అర్హత కలిగిన ప్రతి గిరిజనుడికి అందించేందుకు అధికారులు క్షే త్రస్థాయిలో పర్యటించాలని, అర్హులకు అందే విధంగా సమ న్వయంతో కృషి చేయాలని తెలిపారు. అర్హులైన గిరిజను లకు ప్రభుత్వ సంక్షేమ పథకా లు అందించుటలో ముందుం డాలని అన్నారు. కేంద్ర ప్రభు త్వం చేపట్టిన ప్రధాన మంత్రి జన్ మన్, ప్రధానమంత్రి జుగా ఇతర ఆదివాసి గిరిజన సంక్షే మ పథకాలను సమర్ధవంతం గా అమలు చేయాలని తెలి పారు. గిరిజనులలో విద్యావం తులను అభివృద్ధి చేయాలని, ప్రభుత్వ పాఠశాలలలో సకల సదుపాయాలు కల్పించి నా ణ్యమైన విద్య అందించాలని, గిరిజనుల ఆరోగ్యం పై ప్రత్యేక శ్రద్ధ వహిస్తూ సకాలంలో అవ సరమైన వైద్య సేవలు అందిం చే విధంగా చర్యలు తీసుకోవా లని తెలిపారు. వ్యవసాయ రంగంలో రైతులకు అవసర మైన మెలకువలు అందించి అధిక దిగుబడి సాధించే విధం గా ప్రోత్సహించాలని, సమగ్ర గిరిజనాభివృద్ధి సంస్థ పరిధిలో వివిధ రకాల ఉత్పత్తుల ఉ త్పాదకతను పెంపొందించాల ని తెలిపారు. బాధ్యతలు స్వీక రించిన సందర్భంగా వివిధ శా ఖల అధికారులు సిబ్బంది ప్రా జెక్ట్ అధికారిని మర్యాద పూర్వ కంగా కలిసి పుష్పగుచ్ఛం అం దించారు.



## కొనసాగుతున్న కళాశాలల నిరవధిక బందు.

**సారంగాపూర్, నవంబర్ 04,ప్రజా జ్యోతి:** తెలంగాణ ప్రైవేట్ డిగ్రీ పీజీ కళాశాలల మానేజ్మెంట్ అసోసియేషన్ పిలుపు మేరకు రాష్ట్రంలోని అన్ని కళాశాలలతో పాటు సారంగాపూర్ మండలంలోని ఏకలవ్య, పద్మావతి డిగ్రీ కళాశాలాలు నిరవధిక బంధును రెండవరోజు కొనసాగించాయి. గత నాలుగు సంవత్సరాల నుండి పెండింగ్లో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయాలనీ, పెండింగ్ లో ఉన్న ఫీజుల ను విడుదల చేయక పోవడం వల్ల కళాశాలల ఖర్చుల నిర్వహణ, సిబ్బందికి జీతాలు చెల్లించలేక ఇబ్బందులు పడుతున్నాయని తెలిపారు. పెండింగ్ బకాయిలను నిరసిస్తూ అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో డిగ్రీ కళాశాలల ప్రిన్సిపల్ అహ్మద్ పాషా, శ్రీనివాస్, యాజమాన్యం సభ్యులు రమేష్, గణేష్ అధ్యాపక బృందం రాజేశ్వర్, సాయికుమార్, మరియు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



## దళిత నాయకులపై పెట్టిన అక్రమ కేసులను కొట్టివేయాలి



**సారంగాపూర్, నవంబర్ 04,ప్రజా జ్యోతి:** సోన్ మండలం పాక్ పట్ల గ్రామంలో దళితుల పక్షాన నిలబడి న్యాయం కోసం ప్రశ్నిస్తున్న జిల్లా అంబేద్కర్ యువజన సంఘం నాయకుల పై అక్రమ కేసులు పెట్టడం అన్యాయం అని వెంటనే అక్రమ కేసులను కొట్టివేయాలి సారంగాపూర్ మండల కేంద్రంలో అంబేద్కర్ యువజన సంఘం మండల అధ్యక్షుడు పిల్లి నాగయ్యా అన్నారు, నాయకులు దేవి శంకర్ మాట్లాడుతూ దళిత నాయకులపై కేసులు వేయడం చూస్తుంటే ప్రశ్నించే నాయకుల గొంతులు నొక్కడమే అని ఖండించారు అధికారులు అక్రమ కేసులను ఎత్తివేయకుంటే మండల కేంద్రంలో ఆందోళన చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమం లో నాయకులు చిన్నోళ్ల ఈశ్వర్,దేవి శంకర్ , గొడిసిరం లింగం, దిలీప్, సన్ని, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## చించోలి బి గ్రామంలో తృట్టిలో తప్పినా ప్రమాదం

**సారంగాపూర్, నవంబర్ 04,ప్రజా జ్యోతి :** మండలంలోని చించొలి బి గ్రామం లో వాహనాలు దారులకు అంతరాయం జరిగింది. హనుమాన్ దేవాలయం వద్ద నుండి కొంత దూరం వరకు రోడ్డు వెడల్పు లేకపోవడం వలన ఇబ్బంది అవుతుంది. అడెల్లి మహా పోచమ్మ దేవాలయనికి రాకపోకలు చించొలి గ్రామం నుండే కొనసాగుతుయి. ఘత కొన్ని రోజుల నుండి పత్రిక లో వచ్చిన సంబంధిత అధికారులు స్పందించడం లేదు. రోడ్డు వెడల్పు లేక లారీ మధ్యలో పశువు ఇరుక్కు పోయింది. వెంటనే అక్కడ ఉన్న గ్రామస్తులు స్పందించి నెమ్మదిగా గేదెను పక్కన నెట్టారు. పక్కన మురికి కాలువలో గేదె పడితే రైతు పరిస్థితి ఎవరికీ చెప్పుకోలేని గోరం ఉండేది. ఇప్పటికైనా అధికారులు స్పందించి చర్యలు తీసుకోలని వాహనాదారులు, మండల ప్రజలు కోరుతున్నారు.



## పాత దేగామలో "ముంపు బాధితుల పునరావాస కమిటీ" గ్రామస్తుల ముందర ఏకగ్రీవ ఎన్నిక

**బజార్ హత్నూర్, నవంబర్ 4 (ప్రజా జ్యోతి):** పాత దేగామ గ్రామములో మిగిలిన ముంపు బాధితులువారి సమస్యల సాధన కోసంఆదివారం రోజు రాత్రి దేగామ లోని అంబేద్కర్ భవనంలో ఒక సంఘంగా ఏర్పడినట్లు ఆ సంఘం గౌరవ అధ్యక్షులు మల్లెపూల విజయ్, కార్యవర్గఅధ్యక్షులు ఉయిక సుదర్శన్ లు మంగళవారం రోజు ఒక సంయుక్త ప్రకటన ద్వారా తెలిపారు. సంఘంలో బజార్ హత్నూర్ ప్రాజెక్ట్ లో ముంపుకుగురి ఐన మిగిలిన నిర్వాసితుల సాధక బాధకాలను ఈ సమావేశంలో తెలుసుకొని చర్చించి నట్లు వారు పేర్కొన్నారు. ఇకముందు తమ సమస్యలు అధికారులకు, నాయకులకు విన్నపంలుచేసి సాధించుకొనుటకు సంఘంను ఏక గ్రీవంగాఎన్నుకున్నారు. ఈ సంఘంతో ఇక ముందు సమస్యలు సాధించు కొంటామన్నారు. పాత దేగామ గ్రామముంపు బాధితుల పునరావాసకమిటీని గ్రామస్తుల సమక్షంలో అందరి ఆమోదంతో ఎన్నిక చేసుకొని తీర్మాణం చేసినట్లు వివరాలు చెప్పారు. ముంపు బాధితుల పున్నారావాస కమిటీ గౌరవ



అధ్యక్షులుగా మల్లెపూల విజయ్, అధ్యక్షులుగా ఉయిక సుదర్శన్, ఉపాధ్యక్షులుగా బొంగురాలలక్ష్మన్, ప్రధాన కార్యదర్శిగా పాముల లక్ష్మన్, ప్రచార కార్యదర్శిగా గోధుమల కిష్టయ్య, కోశాధికారి కారులుగా కొత్తకొండ శంకర్, కాప్పెభూమయ్య,సలహా సభ్యులు గా గోధుమల అనిల్, కొట్టాల రాకేష్,మ్రి శంకర్, బండారి దశరథ్, పాముల సోమయ్య, బోర్ గంగయ్య,మ్రి కిష్టయ్య, సిడం ఆనంద్ రావ్,పుల్లి ఆడేలు తదితరులు ఎన్నుకోబడినారు.

## వరద నష్ట ప్రభావిత ప్రాంతాల్లో మరమ్మత్తులు త్వరితగతిన పూర్తి చేయాలి

**కలెక్టర్ అభిలాష అభినవ్**

**నిర్మల్ జిల్లా ప్రతినిధి ,నవంబర్ 4 ,( ప్రజాజ్యోతి ):** వర్షాకాలం భారీ వర్షాలు కురిసి వరదలు సంభవించినప్పుడు జిల్లాలోని వివిధ ప్రాంతాలలో జరిగిన నష్టానికి సంబంధించి నివారణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. మంగళవారం సాయంత్రం కలెక్టరేట్లోని తన ఛాంబర్ లో వివిధ విభాగాల ఇంజనీరింగ్ శాఖల అధికారులతో వరద నష్ట నివారణ చర్యలపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో చేపట్టిన వరద నష్ట నివారణ పనులకు సంబంధించి వివరాలను ఆయా అధికారులను అడిగి తెలుసుకున్నారు. చేపట్టిన పనులను నిర్ణిత సమయంలోగా పూర్తి చేయాలని ఆదేశించారు. ఇప్పటివరకు పూర్తయిన పనులకు సంబంధించి సమాచారాన్ని అధికారులు కలెక్టర్ కు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు.



చేపట్టిన పనులన్నింటినీ నిర్ణీత గడువులోగా నాణ్యవంతంగా పూర్తి చేసి ప్రజలకు ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ సమావేశంలో వివిధ విభాగాల ఇంజనీరింగ్ శాఖల అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ఆదిలాబాద్ జిల్లా అన్ని రంగా ల్లో ముందుండాలి

**జిల్లా కలెక్టర్ రాజర్షి షా**

**ఆదిలాబాద్ బ్యూరో, నవంబర్ 4, (ప్రజా జ్యోతి):** జిల్లా యువత చదువుతో పా టు అన్ని రంగాల్లో రాణించి ఆ దర్శంగా నిలవాలని జిల్లా కలె క్టర్ రాజర్షి షా పిలుపు నిచ్చా రు. మంగళవారం స్థానిక జడ్పీ సమావేశ మందిరంలో యువ జన సర్వీసుల శాఖ ఆధ్వర్యం లో నిర్వహించిన జిల్లా స్థాయి యువజనోత్సవాలు కార్యక్ర మాన్ని ఆయన జ్యోతి ప్రజ్వల న చేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ముందుగా వి ద్యార్థులు, యువత, కళాకారు లు ఆకర్షణీయమైన సాంస్కృ తిక ప్రదర్శనలు ఇచ్చారు. అ నంతరం కలెక్టర్ మాట్లాడు తూ ఆదిలాబాద్ జిల్లా అన్ని రంగాల్లో ముందుండాలనే ల క్ష్యంతో ప్రతి ఒక్కరూ కృషి చే యాలన్నారు. విద్యార్థి దశలో నే మంచి మార్గంలో నడవడం అలవాటు చేసుకోవాలని సూ చించారు. అందుకే జిల్లాలో ఆ రోగ్య పాఠశాల కార్యక్రమంను ప్రారంభించామని, ఆరోగ్యంగా ఉంటేనే విద్యలో, జీవితంలో విజయం సాధించవచ్చని అ న్నారు. ఉన్నత విద్యాపరంగా విద్యార్థులు ఐఐటీ, నీట్, జెఈఈ లాంటి జాతీయ స్థాయి పోటీ లకు సిద్ధం కావాలని సూచిం చారు. ఈ నేపథ్యంలో ప్రభు త్వం వారి స్టార్ 50, సెంటర్ ఆ ఫ్ ఎక్సలెన్స్ పథకాలు అమ లులో ఉన్నాయని తెలిపారు. ఈ అవకాశాలను విద్యార్థులు వినియోగించుకోవాలని సూ చించారు. మన దేశ సంస్కృ తి, సాంప్రదాయాలు, సంప్రదా య కళల పట్ల యువతకు అ వగాహన కల్పించాలన్నారు.




గుస్సాడీ నృత్యానికి ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా కళాకారులు పొందిన పద్మశ్రీ పురస్కారం మ న గర్వకారణమని తెలిపారు. అలాగే మహావ లడ్డు కి ఇటీవ ల లభించిన జాతీయ స్థాయి గుర్తింపు, ప్రధాని మన్ కీ బాత్ కార్యక్రమంలో ప్రస్తావన మన జిల్లాకు ప్రత్యేక గౌరవం తీసుకొ చ్చాయని కలెక్టర్ గుర్తుచేశారు. మారుమూల ప్రాంతాల్లో రక్త హీనత నివారణకు ప్రత్యేక కా ర్యక్రమాలు చేపట్టడం జరుగు తుందని తెలిపారు. ఈ కార్యక్ర మంలో ఏర్పాటు చేసిన ఇన్నో వేషన్ స్టాళ్లను కలెక్టర్ సంద ర్శించి విద్యార్థుల ప్రతిభను ప్ర శంసించారు. ఈ కార్యక్రమంలో శిక్షణ కలెక్టర్ సలోని చబ్రా, జి ల్లా బిసి సంక్షేమ అధికారి రాజ లింగు, డివైఎస్ఓ శ్రీనివాస్, అ ధికారులు, విద్యార్థులు, యు వత, పోషకులు, కవులు, కళా కారులు, ప్రజలు పాల్గొన్నారు.

# జిల్లాలో పత్తి కొనుగోలు సజావుగా సాగేందుకు చర్యలు

జిల్లా కలెక్టర్ రాజర్షి షా



**ఆదిలాబాద్ బ్యూరో,నవంబర్ 4, (ప్రజా జ్యోతి):** రాష్ట్రవ్యాప్తంగా పత్తి కొనుగోళ్ల పై జిన్నింగ్ మిల్లుల అసోసియేషన్ తీసుకున్న నిర్ణయం నేపథ్యంలో పత్తి కొనుగోళ్లు సజావుగా కొనసాగేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ రాజార్షి షా తెలిపారు. మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో కలెక్టర్ అధ్యక్షతన సీసీఐ, జిన్నింగ్ మిల్లుల యజమానులు, మార్కెటింగ్, వ్యవసాయ, రవాణా, అగ్నిమాపక తదితర శాఖల అధికారులతో పత్తి కొనుగోళ్లపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్రం లోని జిన్నింగ్ మిల్లులు నవంబర్ 6వ తేదీ నుండి నిరవధికంగా మూసివేయనున్నట్లు తెలంగాణా కాటన్ జిన్నింగ్ మిల్స్ అసోసియేషన్ ప్రకటించిన నేపథ్యంలో, జిల్లా స్థాయిలో పరిస్థితులను సమీక్షించామని తెలిపారు. సీసీఐ వారు జిన్నింగ్ మిల్లులకు జాబ్ వర్క్ కేటాయింపును ఎల్ 1, ఎల్ 2 విధానంలో నిర్వహించడం పట్ల మిల్లుల యజమానులు అభ్యంతరం వ్యక్తం చేశారని, ఈ అంశంపై జిల్లా స్థాయి కమిటీ చర్చించి అభిప్రాయాలను రాష్ట్ర స్థాయికి నివేదించనున్నట్లు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం,కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (ముంబాయి) స్థాయిలో తీసుకునే తుది నిర్ణయం ప్రకారం పత్తి కొనుగోళ్లు కొనసాగుతాయని తెలిపారు. రైతుల ప్రయోజనాలు దృష్టిలో ఉంచుకుని కొనుగోలు ప్రక్రియ ఎటువంటి అంతరాయం లేకుండా జరిగేలా చర్యలు తీసుకుంటామని కలెక్టర్ పేర్కొన్నారు. అలాగే సీసీఐ వారు నవంబర్ 3వ తేదీ నుండి ఎకరాకు పత్తి కొనుగోలు పరిమితిని 11.74 క్వింటాళ్ల నుంచి 7 క్వింటాళ్లకు తగ్గించినట్లు తెలిపారు. రాష్ట్ర స్థాయి మార్కెటింగ్ శాఖ నిర్ణయం వచ్చిన తరువాత, సాఫ్ట్‌వేర్‌లో ఎకరానికి 7 క్వింటాళ్లకు మించి దిగుబడి ఉన్న రైతుల పత్తి కొనుగోళ్లు సంబంధిత వ్యవసాయ విస్తరణాధికారి (ఏఈఓ) ధృవీకరణతోనే అనుమతిస్తామని కలెక్టర్ తెలిపారు. జిల్లా లోని పత్తి మార్కెట్‌యార్డుల్లో కొనుగోలు కేంద్రాలను సక్రమంగా నిర్వహించాలని, తగిన రవాణా, అగ్నిమాపక, భద్రతా చర్యలను చేపట్టాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు. రైతులు ఎటువంటి ఇబ్బందులు ఎదుర్కోకుండా కొనుగోలు కేంద్రాల వద్ద తాగునీరు, విశ్రాంతి ఏర్పాట్లు, పారదర్శకతకు కట్టుబడి ఉండాలని సూచించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ శ్యామలాదేవి, శిక్షణ కలెక్టర్ సలోని చబ్రా, అదనపు ఎస్పీ సురేందర్ రావు, మార్కెటింగ్ అధికారి గజానన్, జిన్నింగ్ మిల్లుల యజమానులు, అధికారులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ సంక్షేమ పథకాలపై ప్రతి ఒక్కరూ అవగాహన పెంచుకోవాలి



జిల్లా కలెక్టర్ రాజర్షి షా

**ఆదిలాబాద్ బ్యూరో,నవంబర్ 4, (ప్రజా జ్యోతి):** ప్రభుత్వ సంక్షేమ పథకాలపై ప్రతి ఒక్కరూ అవగాహన పెంచుకొని పరిశ్రమల స్థాపన ద్వారా ఆర్థికంగా అభివృద్ధి సాధించాలని జిల్లా కలెక్టర్ రాజార్షి షా పిలుపునిచ్చారు. మంగళవారం స్థానిక ఎస్సీ స్టడీ సర్కిల్ లో పరిశ్రమల శాఖ ఆధ్వర్యంలో ఎంఎస్ ఎంఈ, యుడివైఏ ఎం రిజిస్ట్రేషన్, పిఎం ఈ జిపి, పిఎం ఎఫ్ ఎం ఈ, ఫైనాన్షియల్ లిటరసీ, వివిధ సంక్షేమ పథకాలపై నిర్వహించిన ఒకరోజు అవగాహన సదస్సులో కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందిస్తున్న పథకాలపై ప్రజలందరూ అవగాహన పెంచుకుంటేనే సమాజంలో ఆర్థిక స్వావలంబన సాధ్యమవుతుందని పేర్కొన్నారు. పరిశ్రమల స్థాపనతో స్వయం ఉపాధి మాత్రమే కాకుండా మరికొంత మందికి ఉపాధి అవకాశాలు సృష్టించవచ్చని తెలిపారు. రుణాల మంజూరు ప్రక్రియలో ఇబ్బందులు రాకుండా అవసరమైన ధ్రువపత్రాలను సమగ్రంగా జతపరచడం ఎంతో అవసరమని సూచించారు. ఇప్పటికే జిల్లాలో డ్వాక్రా రుణాలను సద్వినియోగం చేసుకుంటూ యువత సెంటరింగ్, సిమెంట్ బ్రిక్స్ తయారీ, టెంట్ హౌస్, బ్యూటీ పార్లర్ వంటి వ్యాపారాలను ప్రారంభించి లబ్ధి పొందుతున్నారని పేర్కొన్నారు. ఇలాంటి వ్యాపారాలను మరింత విస్తరించేందుకు ప్రభుత్వం పలు రకాల ప్రోత్సాహక పథకాలను అందుబాటులో ఉంచిందని వివరించారు. ఈ కార్యక్రమంలో పరిశ్రమల స్థాపన, రుణాల దరఖాస్తు విధానం, యూడియామ్ రిజిస్ట్రేషన్, ప్రాజెక్ట్ రిపోర్ట్ తయారీ వంటి అంశాలపై అధికారులు వివరించారు. ఈ కార్యక్రమంలో శిక్షణ కలెక్టర్ సలోని చబ్రా, పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ పద్మభూషణ్ రాజు, లీడ్ బ్యాంక్ మేనేజర్ ఉత్పల్ కుమార్, ఎస్సీ కార్పొరేషన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ మనోహర్, మైనార్టీ సంక్షేమ అధికారి ఖలీం, వివిధ శాఖల అధికారులు, వ్యాపారులు, లబ్ధిదారులు, నిరుద్యోగ యువత, తదితరులు పాల్గొన్నారు.



# ఆసుపత్రుల రసాయన వ్యర్థాలను సాధారణ చెత్తలో కలప వద్దు

జిల్లా కలెక్టర్ రాజర్షి షా




**ఆదిలాబాద్ బ్యూరో,నవంబర్ 4, (ప్రజా జ్యోతి):** ఆసుపత్రులు, వెటర్నరీ హాస్పిటల్స్, పరిశ్రమల్లో ఉత్పత్తి అయ్యే మానవ, రసాయన వ్యర్థాలను సాధారణ చెత్తలో కలపరాదని జిల్లా కలెక్టర్ రాజర్షి షా స్పష్టం చేశారు. మంగళవారం ఆయన క్యాంపు కార్యాలయంలో బయో మెడికల్ వేస్ట్ మేనేజ్‌మెంట్ రూల్స్%-%2016 అమలుపై జిల్లా స్థాయి పర్యవేక్షణ కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ బయో మెడికల్ వ్యర్థాలను గుర్తింపు పొందిన సంస్థల ద్వారా మాత్రమే శాస్త్రీయ పద్ధతిలో ధ్వంసం చేయాలని సంబంధిత విభాగాల అధికారులకు సూచించారు. ఆసుపత్రులు, వెటర్నరీ విభాగాలు, పరిశ్రమలు ఉత్పత్తి చేసే వ్యర్థాలను మున్సిపల్ చెత్తలో కలిపితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. బయో మెడికల్ వ్యర్థాల నిర్వహణలో నిర్లక్ష్యం ప్రాణాంతకమని, ప్రజారోగ్యానికి తీవ్రమైన ముప్పు కలగవచ్చని కలెక్టర్ ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సమావేశం లో జిల్లా వైద్య ఆరోగ్యాధికారి డా. నరేందర్ రాథోడ్, రిమ్స్ డైరెక్టర్ డా. జైసింగ్ రాథోడ్, మున్సిపల్ కమిషనర్ రాజు, కమిటీ సభ్యులు, బయో మెడికల్ వేస్ట్ మేనేజ్‌మెంట్ సంస్థల ప్రతినిధులు, పాల్గొన్నారు.

# నవంబర్ 15లోగా ఉపకార వేతనాల ప్రాసెసింగ్ పూర్తి చేయాలి

జిల్లా కలెక్టర్ రాజర్షి షా

**ఆదిలాబాద్ బ్యూరో, నవంబర్ 4, (ప్రజా జ్యోతి):** జిల్లాలో పెండింగ్‌లో ఉన్న ఉపకారవేతనాల విడుదల ప్రక్రియను ఈ నెల 15లోగా పూర్తి చేసి షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ లాగిన్‌కు పంపించాలని జిల్లా కలెక్టర్ రాజర్షి షా సంబంధిత అధికారులనుఆదేశించారు. మంగళవారం సాయంత్రం కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా 2023%-24, 2024-25, 2025-%26 విద్యా సంవత్సరాలకు సంబంధించిన పోస్ట్, ప్రీ-మెట్రిక్ ఉపకారవేతనాల పురోగతిని సమీక్షిస్తూ కలెక్టర్ పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ డిసెంబర్ 31 తర్వాత లావాదేవీలు నిలిచిపోతాయని, ఈ లోపు విద్యార్థుల వివరాలు ఈ-పాస్ లాగిన్‌లో నమోదు చేయకపోతే సంబంధిత ప్రిన్సిపాళ్లు, ప్రధానోపాధ్యాయులు బాధ్యత వహించాల్సి ఉంటుందని హెచ్చరించారు. ప్రతి విద్యార్థి బ్యాంకు ఖాతా ఆధార్‌తో సీడ్ చేయడం తప్పనిసరి అని స్పష్టం చేశారు. ఈ సంవత్సరం నుంచి ప్రైవేట్ పాఠశాలల్లో 9 వ,10 వ తరగతులు చదువుతున్న విద్యార్థులకు కూడా ఉపకారవేతనాలు మంజూరు చేయనున్నట్లు తెలిపారు. వారి కుటుంబ వార్షిక ఆదాయం రూ.2.50 లక్షలను మించరాదని పేర్కొన్నారు. జిల్లాలో ఇప్పటివరకు 4,900 మంది విద్యార్థులు అర్హులుగా గుర్తించడం జరిగిందని, వారిని వెంటనే ఈ-పాస్ లాగిన్‌లో నమోదు చేయాలని, మండల విద్యాధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో శిక్షణ కలెక్టర్ సలోని చబ్రా, ఎస్సీ సంక్షేమ అధికారి సునీత కుమారి, జిల్లా ఇంటర్మీడియేట్ విద్యాధికారి గణేష్ జాదవ్, పోస్టల్ బ్రాంచ్ అధికారి రాజేష్ తదితరులు పాల్గొన్నారు.



# ఆదిలాబాద్‌లో భూ మోసం సూత్రధారి అరెస్టు

**ఆదిలాబాద్ బ్యూరో, నవంబర్ 4, (ప్రజా జ్యోతి):** మావల పోలీసులు ఫోర్జరీ చీ టింగ్ కేసులో ప్రధాన నిందితు డిని అరెస్టు చేశారు. ఆదిలా బాద్ లోని శాంతినగర్ వీధికి చెందిన సబింకర్ శారద ఇచ్చి న ఫిర్యాదు మేరకు, ఫోర్జరీ, క్రి మినల్ అతిక్రమణ, మోసంతో కూడిన భారీ భూ మోసం కేసు లో మావల పోలీస్ స్టేషన్ కేసు నమోదు చేసి ప్రధాన నిందితు డిని అరెస్టు చేసింది. అరెస్టయి న నిందితుడిని ఆదిలాబాద్ లోని పిట్టలవాడ నివాసి అయి న 36 ఏళ్ల వ్యాపారవేత్త గొడ్డెం ల్ల శ్రీనివాస్ స/ఓ రాములుగా గుర్తించారు. భారతీయ శిక్షా స్మృతి (ఐపిసి ) సెక్షన్లు 420 (మోసం చేయడం మరియు నిజాయితీ లేకుండా ఆస్తిని అప్పగించడానికి ప్రేరేపించ డం), 447 (నేరపూరిత అతి క్రమణ), 467 (విలువైన సె క్యూరిటీని ఫోర్జరీ చేయడం), 468 (మోసం చేయడానికి ఫో ర్జరీ చేయడం), 471 (నకిలీ పత్రాన్ని నిజమైనదిగా ఉప యోగించడం), సెక్షన్ 34 (ఉ మ్మడి ఉద్దేశ్యంతో అనేక మంది వ్యక్తులు చేసిన చర్యలు) తో కలిపి కేసు నమోదు చేశారు. ఫిర్యాదుదారుడు సబింకర్ శారద, 06.01.2022 నాటి రి జిస్టర్డ్ సేల్ డీడ్ (డాక్. నం. 16 6/2022) ద్వారా మావలలో ని సై. నెం. 31లో 1350 చద రపు అడుగుల విస్తీర్ణంలో ఉ న్న ఓపెన్ ప్లాట్ (డోర్ నం. 3-2 8/5/14/11) కొనుగోలు చేశా రు. నిందితుడు గొడ్డెంల్ల శ్రీని వాస్, పరారీలో ఉన్న ముగ్గురు సహచరులు (బొమ్మన పద్మ, జి. బాపురావు, రమేష్) కలిసి అదే ఆస్తిపై యాజమాన్యాన్ని ప్రకటించుకోవడానికి నకిలీ గ్రా మ పంచాయతీ పన్ను రసీదు లను సృష్టించారని ఆరోపించా రు. నిందితుడు ఈ నకిలీ పత్రా లను ఉపయోగించి ప్లాట్‌ను త న పేరు మీద (డాక్. నం. 818 4/2022) నమోదు చేసుకు న్నాడు. తరువాత ప్లాట్‌ను మ రొక పార్టీకి విక్రయించడానికి ప్రయత్నించాడు. అసలు యజ మాని, ఫిర్యాదుదారుడు గత జూన్ 30న కాంపౌండ్



వాల్ ని ర్మాణం ప్రారంభించినప్పుడు, నిందితుడు పనిని అడ్డుకుని, నకిలీ పత్రాలను తయారు చే శాడు.

**దర్యాప్తు, అరెస్టు**

ఆదిలాబాద్ పోలీసు సూప రిం టెండెంట్ ఆదేశించిన విచారణ తర్వాత 3 న ఎఫ్ ఐ ఆర్ నం బర్ 588/2025 కేసు నమోదు చేశారు.పోలీస్ ఇన్‌స్పెక్టర్ కె. స్వామి నేతృత్వంలో జరిగిన దర్యాప్తులో, గ్రామ పంచాయ తీ, మున్సిపల్ రికార్డులు నిం దితులు ఉపయోగించిన పత్రా లు తప్పుడువని, అధికారిక రి కార్డులలో లేవని నిర్ధారించా యని తేలింది.నిందితుడు గొడ్డెంల్ల శ్రీనివాస్‌ను ఆదిలా బాద్‌లోని పిట్టలవాడలో మం గళ వారం ఉదయం 05:30 గంటలకు విజయవంతంగా అరెస్టు చేశారు. విచారణలో, నిందితుడు మహారాష్ట్రలోని నాందేడ్‌లో ఇంటి పన్ను రసీ దును జి. బాపురావు సహా యంతో నకిలీగా తయారు చే సినట్లు మరియు తరువాత మోసపూరిత లావాదేవీ, తదు పరి అమ్మకపు ప్రయత్నంలో బొమ్మన పద్మ, నూనె రమేష్ (ఎ4) లను అరెస్ట్ చినట్లు అం గీకరించాడు. దర్యాప్తు సమ యంలో నకిలీ పన్ను రసీదు నం. 707855 సేల్ డీడ్ (డాక్. నం. 8148/2022)తో సహా న కిలీ పత్రాలను స్వాధీనం చేసు కున్నారు.

# మెడికల్ బోర్డును పునరుద్ధరణ చేయాలి

- సింగరేణిలోని పెండింగ్ సమస్యలను వెంటనే పరిష్కరించాలి
- ఐఎన్టియుసి సెక్రటరీ జనరల్ బి. జనక్ ప్రసాద్



**మంచిర్యాల ,4,నవంబర్ (ప్రజాజ్యోతి ):** సింగరేణిలో గుర్తింపు సంఘం వైఫల్యం, సింగరేణి యాజమాన్యం మొండి వైఖరి తో పేరుకుపోయిన అన్ని పెండింగ్ సమస్యలను వెంటనే పరిష్కరించాలి ఐఎన్టియుసి సెక్రటరీ జనరల్ బి. జనక్ ప్రసాద్ డిమాండ్ చేశారు . సింగరేణి కార్మికుల పెండింగ్ సమస్యలపై తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. ఐఎన్టియుసి సమావేశం లో ప్రధాన అతిథిగా పాల్గొన్న యూనియన్ సెక్రటరీ జనరల్ బి. జనక్ ప్రసాద్ పలు ప్రధాన డిమాండ్ల విషయాలపై మాట్లడారు . మెడికల్ బోర్డును పునరుద్ధరణ చేయాలని, గత 9 నెలలుగా నిలిచిపోయిన మెడికల్ బోర్డును తక్షణమే పునరుద్ధరించాలని, అలాగే ఇన్వలిడేషన్ కాని కార్మికులకు రివ్యూ మెడికల్ బోర్డు నిర్వహించాలన్నారు . కారుణ్య నియామకాల విషయములో మెడికల్ పూర్తి చేసి నియామక ఉత్తర్వుల కోసం ఎదురుచూస్తున్న దాదాపు 300 మందికి వెంటనే నియామక పత్రాలు ఇవ్వాలన్నారు కార్మిక వ్యతిరేక విధానాల రద్దు చేయాలని, నూతన బదిలీ విధానం, కనీస 150 మస్టర్ల సర్క్యులర్ లను ఇవన్నీ వెంటనే రద్దు చేయాలని విజ్ఞప్తి చేశారు. కార్మికుల సమస్యల పరిష్కారానికి కంపెనీ లెవల్ స్ట్రక్చర్ అలాగే జేసిసి సమావేశాలను వెంటనే నిర్వహించాలని సూచించారు. సింగరేణి కార్మికులందరికీ స్వంత ఇల్లు కల నెరవేర్చే దిశగా తమ యూనియన్ పరంగా ప్రత్యేక ప్రణాళిక సిద్ధం చేసిందని, సంబంధిత మంత్రులతో ఇప్పటికే చర్చలు జరిగినట్లు తెలిపారు. కార్మికులపై పెర్క్స్ మీద ఉన్న ఇన్కమ్ టాక్స్ భారంను తొలగించే దిశగా చర్యలు ప్రారంభమయ్యాయని, త్వరలోనే మాఫీ ప్రకటించనున్నారు. ఇతర తక్షణ పరిష్కార డిమాండ్లు అయిన పెండింగ్‌లో ఉన్న మారుపేర్ల మార్పులు, విజిలెన్స్ కేసుల పరిష్కారం, డిస్మిస్ కార్మికుల పునరుద్ధరణ, కేడర్ స్కీమ్ అమలు, తదితర అన్నింటిని తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఇదే సందర్భం లో సింగరేణి కార్మికుల కోసం కాంగ్రెస్ ప్రభుత్వం సాధించిన విజయాలను వివరించారు .కొత్త బొగ్గు గనుల ప్రారంభం ద్వారా సింగరేణికి కొత్త ఊపిరని, సింగరేణి కార్మికులకు 34 శాతం లాభాల వాటా, కాంట్రాక్ట్ కార్మికులకు 5 వేల 500 లాభాల వాటా, జేబిసిసిఐ లో ఐఎన్టియుసి కృషి ఫలితంగా 1 లక్షా 3 వేల పిఎల్ఆర్ బోనస్, రాష్ట్ర ప్రభుత్వ కృషి ఫలితంగా 1 కోటి ప్రమాద బీమా పాలసీ (ప్రీమియం లేకుండా) అమలులోకి వచ్చిందన్నారు .ఈ కార్యక్రమంలో సెంట్రల్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ ధర్మపురి గారు, వైస్ ప్రెసిడెంట్లు వడ్డేపల్లి దాస్, కె. సదానందం, జనరల్ సెక్రటరీలు ఎం.డి. అక్రం, వికాస్ కుమార్ యాదవ్, డిప్యూటీ జనరల్ సెక్రటరీలు గడ్డం కృష్ణ, నాచగోని దశరథం గౌడ్, గడ్డం తిరుపతి, మహిళా నాయకురాలు లలిత శ్రీ, అలాగే సెంట్రల్ నాయకులు వి. అశోక్, సురేష్, మధు, రాజ్ కుమార్, రంజేందర్ తదితరులు పాల్గొన్నారు.



## నూతన ఎంపిడిఓ ను కలిసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు

**ఇచ్చోడ, నవంబర్ 4, (ప్రజా జ్యోతి):** ఇచ్చోడ మండల కాంగ్రెస్ కమి టీ ఆధ్వర్యంలో మండలానికి నూతనంగా వచ్చిన స్థానిక ఎం పీడీవో నరేష్ ని మర్యాద పూ ర్వకంగా ఇచ్చోడ మండల కాం గ్రెస్ పార్టీ నాయకులుకలిశారు. ముందుగా శాలువాతో సన్మా నం చేసి శుభాకాంక్షలు తెలిపా రు. మండలఅభివృద్ధిగురించి, వివిధ పనుల పర్యవేక్షణ గు రించి చర్చించారు. ఈ కార్యక్ర మంలో ఏఎంసీ చైర్మన్ కొమ రం సత్యవతి కోటేశ్వర్, ఇచ్చో డ మండల అధ్యక్షులు కళ్లెం నారాయణ రెడ్డి, బోథ్ నియో జకవర్గ ఎస్సీ సెల్ చైర్మన్ కొ త్తూరు లక్ష్మణ్, బోథ్ నియోజ కవర్గ మైనారిటీ చైర్మన్ ముస్త ఫా, డిస్ట్రిక్ ఎస్సీ సెల్ సెక్రెటరీ జై పాల్, ఏఎంసీ డైరెక్టర్ బైరి ల చ్చన్న, ఆత్మ చైర్మన్ షేక్ గౌస్, ఆత్మ చైర్మన్ శివకుమార్, మా జీ ఉప సర్పంచ్ షేక్ మహబూ బ్, ఇచ్చోడ మండల మైనార్టీ చైర్మన్ షేక్ రషీద్, ఇచ్చోడమం డల్ ఎస్సీ సెల్ అధ్యక్షులు పట్ల గోవర్ధన్, మధుకర్, బుద్ధి లక్ష్మ ణ్, ప్రవీణ్ పటేల్, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# బోరిగామ ను సందర్శించిన రాష్ట్ర ఆర్టీఐ చీఫ్ కమిషనర్




**ఇచ్చోడ, నవంబర్ 4, (ప్రజా జ్యోతి):** ఇచ్చోడ మండలంలోని బోరి గామ గ్రామం లోని జిల్లా పరిష త్ సెకండరీ పాఠశాలను ఆర్టీఐ చీఫ్ కమిషనర్ డాక్టర్ గోపిడి చంద్ర శేఖర్ రెడ్డి ఐఎఫ్ ఎస్, సందర్శించారు. ఇందులో భా గంగా పాఠశాలను పరిశీలిస్తూ విద్యార్థులకు కల్పిస్తున్న వస తులను అడిగి తెలుసుకున్నా రు. అదేవిధంగా పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమంలో మాట్లాడుతూ విద్యార్థులు భ విష్యత్తులో ఒక లక్ష్యాన్ని ఏర్ప రచుకొని ముందుకు సాగాలని, ఉన్నత శిఖరాలు అధి రోహిం చాలని విద్యార్థులను కోరారు. తాను ఒకటవ తరగతి నుంచి ఏడవ తరగతి వరకు చదువు కున్న పాఠశాల గణనీయంగా అభివృద్ధి చెందడం సంతోష కరంగా ఉందని ఈ యొక్క అభివృద్ధిని ఇలాగే కొనసాగిం చాలని ఉపాధ్యాయులను కోరారు. ఈ కార్యక్రమంలో పా ఠశాల ప్రధానోపాధ్యాయులు రాజేష్ ఉపాధ్యాయులు రమా కాంత్, వినోద్ కుమార్, సాంబ న్న, నిఖిలేష్ ,త్రివేణి గ్రామస్తు లు పాల్గొన్నారు.



## లారీ బైక్ ఢీ. ఒకరు మృతి మరొకరికి తీవ్ర గాయాలు



**జన్నారం,నవంబర్4(ప్రజాజ్యోతి):** లారీ బైక్ ఢీకొని ఒకరు మృతి చెందిన ఘటన మండలంలో చోటుచేసుకుంది.ఎస్.ఐ గొల్లపెల్లి అనూష తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని సింగరాయపేట గ్రామానికి చెందిన గిరిజనుడు అడాయి మారుతి(25) కూలీ పని చేస్తూ జీవనం సాగించేవాడు.రోజు మాదిరిగా మంగళవారం రోజు ఉదయం జన్నారం మండల కేంద్రానికి చెందిన చుక్క గంగాధర్ అనే వ్యక్తి వద్దకు మేస్త్రీ పనికి వెళ్ళాడు.ఉదయం 8.30 గంటల ప్రాంతంలో మేస్త్రి చుక్క గంగాధర్ ను తన ద్విచక్ర వాహనంపై ఎక్కించుకొని తాళ్లపేట వైపు వెళ్తుండగా ,లక్షెటిపేట నుండి జన్నారం వైపు వస్తున్న %ూూ 39 ఖూ% 6579 నెంబర్ గల లారీ డ్రైవర్ అతివేగంతో అజాగ్రత్తగా నడుపుతూ చింతగూడ గ్రామ శివారులో ఎదురుగా వస్తున్న ఆడాయి మారుతి ద్విచక్ర వాహనాన్ని ఢీకొనడంతో ద్విచక్ర వాహనం నడుపుతున్న మారుతి రోడ్డు ప్రక్కన ఎగిరిపడి తలకు తీవ్ర గాయాలు అవడంతో అక్కడికక్కడ మృతి చెందాడు. వెనక కూర్చున్న చుక్క గంగాధరికి తీవ్ర గాయాలు కావడంతో చికిత్స నిమిత్తం లక్షేటిపేట ఆసుపత్రికి తరలించారు. అతివేగంతో, అజాగ్రత్తగా లారీ నడిపి తన కొడుకు మృతికి కారణమైన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి చెందిన లారీ డ్రైవర్ కెలారీ బల రామకృష్ణ పై మృతుడి తండ్రి అడాయి భీము ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై గొల్లపల్లి అనూష తెలిపారు.

## విద్యార్థులకు మండల స్థాయి టాలెంట్ టెస్ట్.



**జన్నారం,నవంబర్4(ప్రజాజ్యోతి):** జన్నారం మండల కేంద్రంలోని బాలికల ఉన్నత పాఠశాలలో మంగళవారం రోజున టి సాట్ మరియు ప్రధానోపాధ్యాయుల సంఘం ఆధ్వర్యంలో విద్యార్థులకు మండల స్థాయి టాలెంట్ పరీక్ష నిర్వహించారు. విద్యార్థులకు వ్యాసరచన, ఉపన్యాస, ప్రతిభా పరీక్ష పోటీలు నిర్వహించారు. వ్యాసరచన పోటీలలో ప్రథమ బహుమతి కట్ల సాకేత్, ఉపన్యాస పోటీలలో ప్రథమ బహుమతి కొత్తపల్లి త్రివేద, ప్రతిభా పరీక్ష పోటీలలో ఎల్ శ్వేత లు ప్రథమ బహుమతులు అందుకున్నారు.వీరికి మండల విద్యాధికారి విజయ్ కుమార్, ప్రధానోపాధ్యాయులు గుండ రామన్న బహుమతులు అందజేశారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు రాజన్న, రాజేందర్, రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత దాముఖ కమలాకర్ తదితరులు పాల్గొన్నారు.

## కొత్త పనుల గుర్తింపు కోసం గ్రామ సభలు

**వాంకిడి,నవంబర్ 04( ప్రజా జ్యోతి):** వాంకిడి మండలములోని కనర్గాం, పటగూడ, చిప్పపల్లి, గోయేగాం గ్రామపంచాయతీ లలో ఉపాధి హామీ పథకంలో రాబోయే 2026-27 ఆర్థిక



సంవత్సరానికి సంబంధించి ప్లానింగ్ ప్రాసెస్ లో భాగంగా కొత్త పనుల గుర్తింపు కోసం గ్రామ సభలు నిర్వహించారు. ఇందులో భాగంగా కనర్గావ్ గ్రామ సభకు హాజరు అయిన ఉపాధి హామీ ఏపీవో శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ గ్రామ పంచాయతీలో గత సంవత్సరం జరిగిన పనుల వివరాలు, కూలీలకు చెల్లించిన వేతనాలు వివరించారు. కొత్త పనుల కొరకు రైతులు స్థానిక పంచాయతీ కార్యదర్శి దగ్గర జాబ్ కార్డ్ , పట్టా పాస్ బుక్ జిరాక్స్ లతో దరఖాస్తు చేసుకోవాలని, తెలిపారు. ఈ సందర్భంగా ఉపాధి హామీ పథకంలో అనుమతించబడిన పనుల జాబితాను గ్రామ సభలో ప్రజలకు చదివి వినిపించారు. గ్రామ సభలో ఏపీవో తో పాటుగా సాంకేతిక సహాయకుడు బొమ్మెన వెంకటేష్, పంచాయతీ కార్యదర్శి సౌమ్య, క్షేత్ర సహాయకుడు రాజ్ కుమార్, పెసా మొబిలైజర్, ఉపాధి హామీ కూలీలు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## మంచిర్యాలలో కుంభవృష్టి, అకాల వర్షం





**మంచిర్యాల ,4,నవంబర్ (ప్రజాజ్యోతి ):** మంచిర్యాలలో గత రెండు మూడు రోజులుగా తీవ్ర ఎండతో వాతావరణం ఉన్నది. అయితే మంగళవారం అకస్మాత్తుగా మధ్యాహ్నం దాదాపు రెండు గంటల పాటు కుంభవృష్టి అకాల వర్షం కురిసింది. ఊహించని విధంగా భారీ వర్షం పడడంతో బయటికి వెళ్ళిన ప్రజలు అలాగే వాహనదారులు ఖంగు తినడమే కాకుండా ఇబ్బందుల పాలయ్యారు. పట్టణం లోని లక్ష్మీ నగర్, హైటెక్ సిటీ, గౌతమ్ నగర్, ఎసిసి, రాంనగర్, తిలక్ నగర్, మార్కెట్ ఏరియా తదితర అన్ని ప్రాంతాల్లో ఉన్నట్టుండి కుండబోతగా వర్షం కురిసింది. ఈ వర్షానికి లోతట్టు ప్రాంతాలన్నీ మరోసారి జలమయమయ్యాయి. అదే విధంగా కాలనీలో, రోడ్ల మధ్య నిలిచి ప్రజలు తమ సొంత పనులపై ప్రజలు బయటకు వెళ్లేందుకు ఇబ్బంది పడ్డారు. అదేవిధంగా వాహనదారులు కూడా ఇబ్బంది పడ్డారు, ఎక్కి వాహనాలు అక్కడే నిలిచిపోయాయి. ఒకేసారి ఇంత భారీ వర్షం పడడంతో మంచిర్యాల పట్టణంలో ప్రతిరోజు ఎప్పుడు వర్షం పడుతుందో అర్థం కాక ప్రజలు తిక మక పడిపోతున్నారు.సాయంత్రం వరకు పట్టం లో వర్షం పడక పోయినా ఇంకా కారు మబ్బులు కమ్ముకుని ఉన్నాయి . మళ్ళీ వర్షం పడే సూచనలు కనిపిస్తున్నాయి . దాంతో ప్రజలు,వాహనదారులు అప్రమత్తం అవుతున్నారు .

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలంగాణ రాష్ట్ర అభివృద్ధికై అహర్నిశలు కృషి చేస్తున్నారు

- తెలంగాణ రాష్ట్ర మంత్రి వివేక్ వెంకటస్వామి
- బీసీ బిడ్డ, యువ నాయకుడు నవీన్ యాదవ్‌ను భారీ మెజారిటీతో గెలిపించాలి
- టిజేఎస్ అధ్యక్షుడు ప్రొఫెసర్ కోదండరామ్



**మంచిర్యాల ,4,నవంబర్ (ప్రజాజ్యోతి ):** కాంగ్రెస్ పార్టీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలంగాణ రాష్ట్ర అభివృద్ధికై అహర్నిశలు కృషి చేస్తున్నారని తెలంగాణ రాష్ట్ర మంత్రి వివేక్ వెంకటస్వామి తెలిపారు . అందువల్ల ప్రజలందరూ ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీకి మద్దతు తెలుపుతున్నారని, ఈ నమ్మకానికి, మద్దతుకు నేను హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని మంత్రి అన్నారు. కాంగ్రెస్ పార్టీకి మద్దతుగా తెలంగాణ జన సమితి (టి జే ఎస్ ) అధ్యక్షుడు ప్రొఫెసర్ కోదండరామ్ అధ్యక్షతన మంగళవారం నిర్వహించిన ప్రెస్ మీట్‌లో తెలంగాణ రాష్ట్ర మంత్రి వివేక్ వెంకటస్వామి కూడా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి వివేక్ మాట్లాడుతూ, కోదండరాం తెలంగాణ ఉద్యమంలో క్రియాశీలక పాత్ర పోషించి, మిలియన్ మార్చ్ వంటి మహత్తర కార్యక్రమాలను తన భుజస్కందాలపై వేసుకొని ముందుకు నడిపారని, ఇంత కృషి చేసిన ఉన్నతమైన వ్యక్తి కోదండరాం కాంగ్రెస్ పార్టీకి మద్దతు ప్రకటించడం ఎంతో ఆనందదాయకమని తెలిపారు. అలాగే, వారు మద్దతు తెలపడానికి గల కారణాలు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా సంక్షేమం కోసం చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలే కావచ్చని, పేద ప్రజల అభ్యున్నతిని లక్ష్యంగా పెట్టుకొని ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను దృష్టిలో ఉంచుకొని ఈ నిర్ణయం తీసుకున్నారని మంత్రి వివరించారు. అలాగే కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న 500 లకు గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల ఉచిత కరెంట్, సన్న బియ్యం, గత పది సంవత్సరాల్లో ఇవ్వని కొత్త రేషన్ కార్డులు, మహిళలను ఆర్థికంగా బలోపేతం చేయాలనే లక్ష్యంతో వడ్డీరహిత రుణాల వంటి అనేక సంక్షేమ పథకాలు పేదల అభివృద్ధికి దోహదపడుతున్నాయన్నారు. తెలంగాణ జన సమితి అధ్యక్షుడు ప్రొఫెసర్ కోదండరామ్ కూడా కార్యకర్తలను, ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ , ప్రతి ఒక్కరూ కాంగ్రెస్ పార్టీకి మద్దతుగా నిలిచి, బీసీ బిడ్డ, యువ నాయకుడు నవీన్ యాదవ్ ను భారీ మెజారిటీతో గెలిపించాలి. అసెంబ్లీలో మీ గొంతుకగా నిలిచి, జూబ్లీహిల్స్ నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేసే నాయకుడు నవీన్ యాదవ్ అవుతారని అన్నారు.

## జిజిహెచ్ ఆర్ ఎం ఓ గా పదోన్నతి పొందిన డాక్టర్ బాలాజీ కి ఘనంగా సన్మానం

**మంచిర్యాల ,4,నవంబర్ (ప్రజాజ్యోతి ):** జిజిహెచ్ ఆర్ ఎం ఓ గా పదోన్నతి పొందిన డాక్టర్ బాలాజీ ని బీసీ హక్కుల పోరాట సమితి నాయకులు మంగలవారం ఘనంగా సన్మానించారు .మంచిర్యాల పట్టణంలోని గౌతమి హాస్పిటల్ లో ప్రభుత్వ ఆసుపత్రిలో అనేక సంవత్సరాలుగా డాక్టర్ గా ఎంబిబిఎస్ ఎమ్మెస్ సర్జన్ గా విధులు నిర్వహిస్తూ ఇటీవల ప్రభుత్వం ఆర్ ఎం ఓ గా పదోన్నతి కల్పించడంతో బీసీ హక్కుల పోరాట సమితి పక్షాన హర్షం వ్యక్తం చేస్తూ సన్మానించారు . రాబోయే రోజుల్లో కూడా డాక్టర్ బాలాజీ సమాజంలో మంచి పేరు ప్రఖ్యాతలు గడించి తాను ఎన్నుకున్న రంగంలో రాణించాలని , మరిన్ని పదోన్నతులు పొంది ఈ సమాజంలో మంచి గుర్తింపుతో పేరు ప్రఖ్యాతలు గడించాలని బీసీ సంఘంగా హర్షిస్తూ ఈ సందర్భంగా కోరారు .

# ప్రతి నాయకుడు ,కార్యకర్త ఐఎన్టియుసి బలోపేతానికి , కార్మికుల సమస్యల కోసం నిబద్ధతగా కృషిచేయాలి

✦ ఐఎన్టియుసి సెక్రటరీ జనరల్ బి. జనక్ ప్రసాద్ ✦ ఐ కే -1ఏ ,ఐకే ఓ సి ఐఎన్టియుసి ఏరియా సెక్రటరీగా పెట్టెం శ్రీనివాస్



**మంచిర్యాల ,4,నవంబర్ (ప్రజాజ్యోతి ):** ఐఎన్టియుసి లోని ప్రతి నాయకుడు ,కార్యకర్త ఐఎన్టియుసి బలోపేతానికి , కార్మికుల సమస్యల కోసం నిబద్ధతగా కృషిచేయాలని ఐఎన్టియుసి సెక్రటరీ జనరల్, తెలంగాణ రాష్ట్ర మినిమమ్ వేజెస్ బోర్డు చైర్మెన్ బి. జనక్ ప్రసాద్ సూచించారు . మంచిర్యాల జిల్లా శ్రీరాంపూర్ ఏరియ ఐ కే -1ఏ ,ఐకే ఓ సి ఐఎన్టియుసి ఏరియా సెక్రటరీగా పెట్టెం శ్రీనివాస్ ను ఐఎన్టియుసి సెక్రటరీ జనరల్ బి. జనక్ ప్రసాద్ నియమించారు యూనియన్ కార్యాలయం లో మంగళవారం ఈ మేరకు యూనియన్ కేంద్ర సీనియర్ ఉపాధ్యక్షులు, జెట్టి శంకర్రావు నెత్రుత్వంలో పెట్టెం శ్రీనివాస్ ను నియమిస్తూ ఉత్తర్వులు అందజేశారు. ఈ సందర్భంగా జనక్ ప్రసాద్ మాట్లాడారు . ఇంచార్జ్ ఏరియా కార్యదర్శిగా నియమితులైన పెట్టెం శ్రీనివాస్ మాట్లాడుతూ, తనపై విశ్వాసం ఉంచి బాధ్యతలు అప్పగించిన బి. జనక్ ప్రసాద్‌కు, సహకరించిన జెట్టి శంకర్రావు లకు హృదయపూర్వక ధన్యవాదములు తెలిపారు. కార్మికుల సమస్యల పరిష్కారానికి కేంద్ర నాయకుల మార్గదర్శకత్వంలో కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో కేంద్ర నాయకులు గరిగ స్వామి, ఏనుగు రవీందర్ రెడ్డి, జనరల్ సెక్రటరీ చాట్ల అశోక్, నాయకులు భీమన్న, జంగం మధు లు పాల్గొన్నారు .

# పెండింగ్ బకాయిలు విడుదల చేయకపోతే రాష్ట్ర వ్యాప్త విద్యార్థి ఉద్యమం తప్పదు

✦ఎస్ఎఫ్ఐ మంచిర్యాల జిల్లా కార్యదర్శి ఈదునూరి అభినవ్




**మంచిర్యాల ,4,నవంబర్ (ప్రజాజ్యోతి):** పెండింగ్ బకాయిలు విడుదల చేయకపోతే రాష్ట్ర వ్యాప్త విద్యార్థి ఉద్యమం తప్పదని ఎస్ఎఫ్ఐ మంచిర్యాల జిల్లా కార్యదర్శి ఈదునూరి అభినవ్ అన్నారు . మంచ్రియల లో మంగళవారం మాట్లాడతూ, ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో మంత్రి క్యాంపు కార్యాలయం ముట్టడి కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలిపారు .విద్యార్థులను సర్టిఫికేట్స్ సందర్భంగా వేదింపులు గురి చేసే విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలన్నారు .తెలంగాణ రాష్ట్రంలో పెండింగ్ స్కాలర్ షిప్స్ ఫీజు రీయింబర్స్ మెంట్ విడుదల చేయాలనీ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా చెన్నూర్ ఎమ్మెల్యే మంత్రి క్యాంపు ఆఫీస్ ముందు ధర్నాతో పాటు వినతిపత్రం అందజేశారు. గతంలో అనేక కార్యక్రమాలు నిర్వహించి నప్పటికి ప్రభుత్వం నుంఛి ఎలాంటి స్పందించలేదని, విద్యార్థులు, తల్లితండ్రులు రోడ్డెక్కి నిరసనలు చేస్తున్న ప్రభుత్వం నిరంకుశంగా వ్యవహ రిస్తుందని, తక్షణమే రాష్ట్రంలో పెండింగ్ బకాయిలను విడుదల చేయాలని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తుందన్నారు . దసరా పండుగకు ముందు యాజమాన్యలకు ప్రభుత్వం హామీ ఇచ్చినట్లుగా కనీసం 12 వందల కోట్లు అయిన విడుదల చేయాలని, ఈ బకాయిలు ఉన్నాయనే పేరుతో ప్రైవేట్ యాజమాన్యాలు విద్యార్థుల నుండి డబ్బులు డిమాండ్ చేస్తున్నారని, సర్టిఫికెట్స్ అడిగితే ముందు విద్యార్థులు చెల్లిస్తేనే ఇస్తామని డిమాండ్ చేస్తున్నారన్నారు. దీనిపై ప్రభుత్వం గ్యారంటీ ఇవ్వాలి. ప్రైవేట్ కళాశాల యాజమాన్యాలు వేధిస్తున్న విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలి.ప్రభుత్వ యూని వర్సిటీలు, కళాశాలలు కూడా సెల్ఫ్ ఫైనాన్స్ కోర్సులు పేరుతో ముందుగానే ఫీజులు కట్టాలని తీవ్ర ఒత్తిడి తెచ్చి, ప్రభుత్వ విద్యాసంస్థలలో కూడా ఫీజులు వసూలు చేస్తున్నారని, ప్రభుత్వం డైరెక్ట్ బెనిఫిట్ ట్రాన్స్ఫర్ (డి.బి.టి) పేరుతో విద్యార్థుల అకౌంట్ లలో నిధులు వేస్తున్నారని, వాటిని చెల్లించాలని ఒత్తిడి తెస్తున్నారని, అందుకే ప్రభుత్వం ఫీజులపై స్పష్టంగా నిర్ణయించి పాత బకాయిలు విడుదల చేయాలన్నారు. ఆందోళన కార్యక్రమాల్లో రాష్ట్ర "స్కాలర్ షిప్స్ ప్రభుత్వ బిక్ష కాదు - రాజ్యాంగం కల్పించిన హక్కు" అని వాటిని సాధించుకునేందుకు ముందుకు వెళతామని తెలిపారు .జిల్లాలో గత ప్రభుత్వం హయాంలో 10 వేల 400 కోట్లు పెండింగ్ లో నిధులు ఉండగా కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 23 నెలలు కావస్తున్న పెండింగ్ నిధులు విడుదల చేయలేదన్నారు. బెస్ట్ అవైలబుల్ స్కీం బకాయిలు, డైట్ ఛార్జీలు బకాయిలు, కాస్మొటిట్ చార్జీలు బకాయిలు, గురుకులాలకు కాంట్రాక్టు పద్ధతిలో ప్రొవిజనల్స్ అందించే వారికి బకాయిలు విద్యారంగం మొత్తం అస్తవ్యస్తంగా మారిందని, ప్రభుత్వం విద్యారంగ అభివృద్ధి కోసం చర్యలు తీసుకోవాలని,.తక్షణమే విద్యారంగానికి సంబంధించిన అన్ని బకాయిలు విడుదల చేయాలని, అభివృద్ధికి చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ డిమాండ్ చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల జిల్లా సభ్యుడు రాజకుమార్, నిఖిల్,మంచిర్యాల టౌన్ కార్యదర్శి హర్షవర్ధన్, సభ్యులు రాంచరణ్, సాయికిరణ్, విష్ణుప్రసాద్, చెన్నూర్ మండల సభ్యులు అంజన్న, ప్రణయ్, దీపక్, వరుణ్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రయాణాల సమయంలో రోడ్డు భద్రతపై అవగాహన కలిగి ఉండాలి



**కాసిపేట నవంబర్ 4 (ప్రజా జ్యోతి):** వాహనదారులు, ప్రజలు, విద్యార్థులు ప్రయాణాల సమయంలో రోడ్డు భద్రతపై అవగాహన కలిగి ఉండాలి అని దేవాపూర్ ఎస్సై గంగారం అన్నారు మంగళవారం దేవాపూర్ గ్రామంలో స్థానికులకు రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా మాట్లాడుతూ హెల్మెట్‌లేకుండా ప్రయాణించడం, డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనం నడపడం, మద్యం సేవించి వాహనం నడపడం, సీటు బెల్టు ఉపయోగించకపోవడం, మొబైల్ ఫోన వినియోగిస్తూ డ్రైవింగ్ చేయడం వంటి చర్యలు ప్రమాదాలకు దారి తీస్తాయని అన్నారు



# టాలెంట్ టెస్ట్ పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేత

**కాసిపేట నవంబర్ 4 (ప్రజా జ్యోతి):** కాసిపేట మండల కేంద్రంలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో టీ సాట్, గజిటెడ్ హెడ్ మాస్టర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సంయుక్తంగా ఉపన్యాస , వ్యాస రచన ,టాలెంట్ టెస్ట్ పోటీలు నిర్వహించారు.ప్లాస్టిక్ వద్దు.. పర్యావరణాన్ని రక్షిద్దాం అనే అంశంపై నిర్వహించిన ఉపన్యాస పోటీల లో మొదటి బహుమతి ప్రీతి కుమారి, రెండో బహుమతి సహస్ర, మూడో బహుమతి సాయి తేజ గెలుపొందడం జరిగిందని మండల విద్యాధికారి ముక్తవరం వెంకటేశ్వర స్వామి తెలిపారు ' విద్యార్థి జీవితంలో క్రమశిక్షణ యొక్క ప్రాధాన్యత తల్లిదండ్రుల పాత్ర' అనే అంశంపై నిర్వహించిన వ్యాస రచన పోటీల లో మొదటి బహుమతి అశ్రత్ సాయి, రెండో బహుమతి తనియా చూర, మూడో బహుమతి అవంతిక గెలుపొందారు.టాలెంట్ టెస్ట్ లో 50 ప్రశ్నలకు సంబంధించి పోటీ పరీక్షల్లో మొదటి బహుమతి అల్లం సాత్విక, రెండో బహుమతి శ్రీ వర్ష, మూడో బహుమతి అశ్విత గెలుపొందగా విజేతలకు బహుమతులు అందజేశారు గెలుపొందిన మూడు విభాగాల్లోని మొదటి బహుమతి సాధించిన విద్యార్థులు ఈ నెల 7 వ తేదీన జరిగే జిల్లా స్థాయి పోటీల్లో పాల్గొననున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంఎన్వో రాథోడ్ రమేష్, కాంప్లెక్స్ హెచ్ఎం ఎల్. సుధాకర్ నాయక్, కాసిపేట ఇన్‌చార్జి హెచ్ఎం అన్నం రమణారెడ్డి, న్యాయ నిర్ణేతలు గణేష్, శంకర్, మోహన్, అరుణ, జ్యోతి, ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# యువకుడి ఆత్మహత్య..

**మందమర్రి, నవంబర్ 04(ప్రజాజ్యోతి):** మందమర్రి మండలంలోని ఊరు రామక్రిష్ణ పూర్ గ్రామానికి చెందిన సింగరేణి కార్మికుడు మెంగని శ్రీకాంత్ 31 గడ్డి మందు తాగి ఆసుపత్రిలో చికిత్స పొందుతు మృతి చెందిన ఘటన చోటుచేసుకుంది. పట్టణ ఎస్సై రాజశేఖర్ తెలిపిన వివరాల మేరకు మెంగని శ్రీకాంత్ దంపతులు నెలరోజుల క్రితం విడాకులు తీసుకున్నారని అన్నారు. ఒంటరిగా మనోవేదనకు గురైన శ్రీకాంత్ శనివారం రాత్రి గడ్డి మందు తాగడంతో కుటుంబీకులు బంధువులు మంచిర్యాల ఆసుపత్రికి తరలించినట్లు తెలిపారు. మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్ ఆసుపత్రికి తరలించినట్లు చికిత్స పొందుతూ శ్రీకాంత్ సోమవారం మృతి చెందినట్లు తెలిపారు. మృతుని బావ అప్పని ప్రవీణ్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్.ఐ రాజశేఖర్ తెలిపారు.



# మత్స్యకారుల ఉపాధి కోసమే చేప పిల్లల పంపిణీ.

✦ జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**లక్షెట్టిపేట,నవంబర్ 4 (ప్రజా జ్యోతి):** మత్స్యకారుల ఉపాధి కోసమే చేప పిల్లల పంపిణీ అని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. మండలంలోని గుల్లకోట ప్రాంతంలో శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్టు బ్యాక్ వాటర్ లో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) చంద్రయ్య, జిల్లా మత్స్యశాఖ అధికారి అవినాష్, మండల తహసిల్దార్ దిలీప్ కుమార్ తో కలిసి చేప పిల్లలను వదిలారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈ ఏడాదికి గాను జిల్లాలో 223.93 లక్షల చేప పిల్లలు పెంచేందుకు ప్రతిపాదన సిద్ధం చేయడం జరిగిందని తెలిపారు. జిల్లాలోని 380 చెరువులు/ రిజర్వాయర్లు ఉన్నాయని, వీటిలో 369 సీజనల్ చెరువులలో 115.65 లక్షల 35- 40 మిల్లీమీటర్ల సైజు గల చేప పిల్లలు, 5 పెరినియల్, 6 రిజర్వాయర్లలో 108.28 లక్షల 80- 100 మిల్లీమీటర్ల సైజు గల చేప పిల్లలను వదలాలని నిర్ణయించినట్లు వివరించారు. మంచిర్యాల నియోజకవర్గంలో 51.58 లక్షల ఉచిత చేప పిల్లలు పంపిణీ చేయడం జరుగుతుందని, 15 నుండి 20 రోజులలో కార్యక్రమాన్ని పూర్తిచేసే విధంగా రూట్ మ్యాప్ తయారుచేసి ప్రభుత్వ నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. గుల్లకోట ప్రాంతంలో మంగళవారం రోజున 24 లక్షల 42 వేల చేప పిల్లలను విడుదల చేయడం జరిగిందన్నారు. చేపలపై ఆధారపడిన మత్స్య సొసైటీలు, మత్స్యకారుల అభివృద్ధి కోసం ప్రభుత్వం చర్యలు చేపట్టిందని, జిల్లాలో స్వయం సహాయక సంఘాలకు మొబైల్ చేపల విక్రయ వాహనాలను నడిపించేందుకు ప్రోత్సహించడం జరిగిందన్నారు. ఫిబ్రవరి, మార్చి 2026 నాటికి చేప పిల్లలు వృద్ధి చెందుతాయని, దాదాపు 1 వేయి మంది చేపలు పట్టేందుకు అవకాశం ఉంటుందన్నారు. జిల్లాలో వినియోగంతో పాటు ఎగుమతి చేసేందుకు సరిపడా చేపల అభివృద్ధి జరుగుతుందని, ప్రణాళిక ప్రకారం సకాలంలో చేప పిల్లల పంపిణీ కార్యక్రమాన్ని పూర్తి చేసేలా అధికారులు చర్యలు తీసుకోవాలని ఆ శాఖ అధికారులను ఆదేశించారు. అనంతరం గుల్లకోటలో లక్ష్మీ ప్రసన్న గ్రామ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. రైతు సంక్షేమంలో భాగంగా ప్రభుత్వం వరి ధాన్యం, పత్తి కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి మద్దతు ధర చెల్లించి రైతుల వద్ద నుండి నిబంధనల



ప్రకారం నాణ్యమైన ఉత్పత్తులను కొనుగోలు చేస్తుందన్నారు. జిల్లాలో 345 వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని, గ్రేడ్ ఏ రకానికి క్వింటాలుకు 2 వేల 389 రూపాయలు, సాధారణ రకానికి క్వింటాలుకు 2 వేల 369 రూపాయలుగా మద్దతు ధర నిర్ణయించడం జరిగిందని, సన్న రకం వడ్లకు గత ఏడాది మాదిరిగా మద్దతు ధరతో పాటు క్వింటాలుకు 500 రూపాయల బోనస్ అందించడం జరుగుతుందన్నారు. రైతుల వద్ద నుండి నిబంధనల ప్రకారం కొనుగోలు చేసిన ధాన్యాన్ని వెంటనే కేటాయించిన ప్రకారంగా రైస్ మిల్లులకు తరలించాలన్నారు. ప్రతి కొనుగోలు కేంద్రానికి 20 టార్పాలిన్ కవర్లను అందించడం జరిగిందని, ఎవరికైనా రానట్లయితే మార్కెటింగ్ అధికారుల సమన్వయంతో టార్పాలిన్ కవర్లను పొందాలని, అకాల వర్షాల నుండి ధాన్యం తడవకుండా కాపాడాలని తెలిపారు. ఒకవేళ ధాన్యం తడిచినట్లైతే వెంటనే తమకు సమాచారం అందించాలని, డ్రయ్యర్స్, క్లీనర్స్ సరిపడా అందుబాటులో ఉన్నాయని, వాటిని వినియోగించి ధాన్యాన్ని కాపాడుకోవచ్చని తెలిపారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ధాన్యం కొనుగోలు చేసేందుకు పూర్తిస్థాయిలో చర్యలు చేపట్టడం జరుగుతుందని, కొనుగోలు కేంద్రాలలో త్రాగునీరు, నీడ, ఇతర మౌలిక వసతులు కల్పించడంతో పాటు ఎలక్ట్రానిక్ తూకం యంత్రాలు, ప్యాడీ క్లీనర్లు, గోనె సంచులు, టార్పాలిన్ కవర్లను అందుబాటులో ఉంచడం జరుగుతుందని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో జిల్లా మత్స్యశాఖ అధికారి అవినాష్, మార్కెట్ కమిటీ చైర్మన్ ప్రేమ్ చంద్, వైస్ చైర్మన్ ఆరీఫ్, నాయకులు పింగళి రమేష్, దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.

# ట్రాఫిక్ రూల్స్ పాటిస్తేనే ప్రమాదాల నివారణ

✦ మంచిర్యాల డీ సీ పీ భాస్కర్



**లక్షెట్టిపేట, నవంబర్ 4( ప్రజా జ్యోతి) :** ట్రాఫిక్ రూల్స్ పాటిస్తేనే రోడ్డు ప్రమాదాలను నివారించవచ్చని మంచిర్యాల డీ సీ పీ ఎగ్గిడి భాస్కర్ అన్నారు. మంగళవారం లక్షెట్టిపేట పోలీసుల ఆధ్వర్యంలో పట్టణంలోని శ్రీనివాస గార్డెన్స్ లో ఏర్పాటు చేసిన ట్రాఫిక్ రూల్స్ పై అవగాహన కార్యక్రమానికి డీ సీ పీ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా డీసీపీ మాట్లాడుతూ పోలీసులు పనిచేస్తున్నది ప్రజల రక్షణ కోసమేనన్నారు. నిత్యం మన ప్రాంతాల్లో వాహనాలపై వెళ్ళే వారు వివిధ ప్రమాదాలకు గురై చనిపోతున్నారన్నారు. ట్రాఫిక్ రూల్స్ పాటించకుండా వాళ్లు చనిపోవడంతో ఎన్నో కుటుంబాలు రోడ్డున పడుతున్నాయన్నారు. ప్రమాదాలకు కారణాలు కేవలం మనం ట్రాఫిక్ నిబంధనలు పాటించకపోవడమేననే విషయాన్ని,మనం ప్రతి ఒక్కరం గుర్తుంచుకోవాలన్నారు. మనమే కాకుండా మన వాళ్లకు కూడా ట్రాఫిక్ రూల్స్ పై అవగాహన కల్పించాలన్నారు. ఎలాంటి ప్రమాదాలు జరగకూడదని ప్రతి ఒక్కరూ నిబంధనలు పాటించాలని, పోలీసులు ప్రజల రక్షణ కోసం ప్రజల కుటుంబాల సంతోషంగా ఉండాలని ఎన్నో విధాలుగా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. కొన్ని ప్రమాదాల్లో గాయపడ్డ వాళ్లని చనిపోయిన వాళ్ళని చూస్తే మనసు చలించిపోతుందని అలాంటి ప్రమాదాలకు నిర్లక్ష్యం మనం రూల్స్ పాటించకపోవడమేనని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రతి ఒక్క డ్రైవర్ గాని, ప్రతి ఒక్క వాహనదారుడు గాని తప్పకుండా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని సూచించారు. బైక్ నడిపే సమయంలో తప్పకుండా హెల్మెట్ ధరించాలని, కారు నడిపే సమయంలో సీట్ బెల్ట్ ధరించాలని స్కూల్ పిల్లలను జాగ్రత్తగా డ్రైవర్లు తీసుకుపోవడం చేయాలన్నారు. మద్యం సేవించి వాహనాలు నడపకూడదని, రాష్ డ్రైవింగ్ నేరంగా భావించాలని అవగాహన కల్పించారు. అంతేకాకుండా ప్రతి ఒక్కరూ వాహన పత్రాలను సరిచూసుకోవాలని డ్రైవింగ్ లైసెన్స్ లేనిదే వాహనం నడపరాదన్నారు. ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తామని వాహనదారులతో, డ్రైవర్లతో ప్రమాణం చేయించారు. మంచిర్యాల ఏసీపీ ప్రకాష్,సీఐ రమణమూర్తి, లక్షెట్టిపేట ఎస్సైలు గోపతి సురేష్, రామయ్య, దండేపల్లి ఎస్సై తహసియుద్దీన్, జన్నారం ఎస్సై అనుషతోపాటు పోలీస్ సిబ్బంది, రవాణా శాఖ అధికారులు, వాహనదారులు డ్రైవర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.



# బీసీ రిజర్వేషన్ సాధనకు మౌన పోరాట దీక్ష

జిల్లా బీసీ జేఏసీ చైర్మన్ రూప్నర్ రమేష్

**ఆసిఫాబాద్ నవంబర్ 04 ప్రజా జ్యోతి:** రాష్ట్ర బీసీ జేఏసీ పిలుపు మేరకు 42 శాతం బీసీ రిజర్వేషన్ సాధన కోసం అష్టాంగ ఆందోళన కార్యక్రమాల భాగంగా ఈ నెల 6న జిల్లా కేంద్రంలోని మహాత్మ జ్యోతిబా పూలే విగ్రహం ముందు మౌన పోరాట దీక్ష నిర్వహించనున్నట్లు జిల్లా బీసీ జేఏసీ చైర్మన్ రూప్నర్ రమేష్ అన్నారు జిల్లా కేంద్రంలోని బీసీ సంక్షేమ సంఘం కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, బీసీ రిజర్వేషన్ సాధించే వరకు మా పోరాటం ఆగదు. మహాత్మ జ్యోతిబా పూలే స్ఫూర్తితో నిరంతర పోరాటం కొనసాగిస్తాం. బీసీలకు న్యాయం జరిగే వరకు వెనుకడుగు వేయం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీసీ జేఏసీ జిల్లా కోఆర్డినేటర్ ఆవిడపు ప్రణయ్, బీసీ యువజన సంఘం ఆసిఫాబాద్ డివిజన్ అధ్యక్షుడు బొట్టుపల్లి ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు. రూప్నర్ రమేష్ బీసీ సమాజాన్ని మౌన దీక్షలో భాగస్వామ్యం కావాలని, దీన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

# ప్రైవేట్ డిగ్రీ కళాశాలల నిరవధిక బందుకు పిడిఎస్యు సంపూర్ణ మద్దతు

జగజంపుల తిరుపతి పిడిఎస్యు జిల్లా ప్రధాన కార్యదర్శి

**ఆసిఫాబాద్, నవంబర్ 4ప్రజా జ్యోతి:** ప్రైవేట్ డిగ్రీ, పీజీ కళాశాలల యజమాన్యాలు ప్రకటించిన నిరవధిక బందుకు ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పిడిఎస్యు) పూర్తి మద్దతు ప్రకటించింది. ఈ సందర్భంగా జిల్లా కేంద్రంలోని జనకాపూర్‌లో పిడిఎస్యు ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించబడింది. సమావేశంలో మాట్లాడిన పిడిఎస్యు జిల్లా ప్రధాన కార్యదర్శి జగజంపుల తిరుపతి మాట్లాడుతూ, గత టీఆర్ఎస్ ప్రభుత్వం కాలం నుంచి ఇప్పటి కాంగ్రెస్ ప్రభుత్వ కాలం వరకు రాష్ట్రవ్యాప్తంగా డిగ్రీ, పీజీ విద్యార్థుల స్కాలర్‌షిప్‌లు, ఫీజు రీయింబర్స్‌మెంట్‌లు దాదాపు 8,800 కోట్లకు పైగా పెండింగులో ఉన్నాయని తెలిపారు. ఈ పెండింగ్ వలన విద్యార్థులు తమ సర్టిఫికెట్ల విడుదలలో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం ప్రైవేట్ కళాశాలల యజమాన్యాలతో చర్చల పేరుతో కాలయాపన చేస్తూ, బడ్జెట్ విడుదల విషయంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని అన్నారు. "ఒకవైపు టోకెన్లు ఇచ్చి చేతులు దులుపుకుంటూ, మరోవైపు అందాల పోటీలకు కోట్ల రూపాయలు ఖర్చు చేయడం ప్రభుత్వం యొక్క విద్యాపై నిర్లక్ష్యాన్ని చూపిస్తోంది అని తిరుపతి విమర్శించారు. పెండింగులో ఉన్న బకాయిలన్నీ తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ, డిగ్రీ కళాశాలల యజమాన్యాలు చేపట్టిన నిరవధిక బందుకు పిడిఎస్యు సంపూర్ణ మద్దతు ఇస్తున్నట్టు తెలిపారు. ప్రభుత్వము వెంటనే చర్యలు తీసుకోకపోతే రాష్ట్రవ్యాప్తంగా పిడిఎస్యు ఆధ్వర్యంలో ఆందోళనలు ప్రారంభిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పిడిఎస్యు జిల్లా సహాయ కార్యదర్శి పెందూర్ నితిన్, జిల్లా నాయకులు జాడి వంశీ, పట్టణ నాయకులు షేక్ సమీర్, దుర్గం లక్ష్మణ్, జగజంపుల తరుణ్ తదితరులు పాల్గొన్నారు.



# తమ పరిస్థితి అత్యంత క్లిష్టంగా మారింది, కాలేజీలను నడపలేని పరిస్థితికి వచ్చింది

- తిరిగి అప్పు పుట్టే పరిస్థితి లేదు భూములు, బంగారం హామీగా పెతిఇనా అప్పు ఎవరు ఇవ్వడంలేదు
- మంచిర్యాలలో ప్రైవేట్ కళాశాలల యాజమాన్యాల నిరసన



**మంచిర్యాల ,4,నవంబర్ (ప్రజాజ్యోతి ):** ప్రస్తుతం తమ పరిస్థితి అత్యంత క్లిష్టంగా మారిందని, ప్రభుత్వానికి సుమారు 12 వేల కోట్లు అప్పుగా తీసుకొని ప్రభుత్వానికి పెట్టుబడి పెట్టామని, తిరిగి అప్పు పుట్టే పరిస్థితి లేదని భూములు, బంగారం హామీగా పెట్టిన విద్యాసంస్థలకు అప్పు ఎవరు ఇవ్వడంలేదని తాము ఇకపై కాలేజీలను నడపలేని పరిస్థితికి వచ్చిందని జీతాలు, భవనాల అద్దెలను కూడా కూడా చెల్లించలేక పోతున్నట్లు మంచిర్యాల ప్రైవేట్ కళాశాలల యాజమాన్యాల వారు ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్నత విద్యాసంస్థల బంధు రెండో రోజు లో భాగంగా పెండింగ్ లో ఉన్న ఫీజు రీఈఎంబర్స్మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని మంచిర్యాల ప్రైవేటు కళాశాలలో యజమాన్యాల ఆధ్వర్యంలో మంగళవారం నిరసన వ్యక్తం చేశారు. ఐబి చౌరస్తాలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి, అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం సమర్పించారు. అనంతరం నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ప్రైవేటు కాలేజీల స్థితిగతులను ప్రభుత్వ దృష్టికి తీసుకురావాలనే ఉద్దేశంతోనే ఈ కార్యక్రమాలను నిర్వహించడం జరిగిందని అన్నారు గత ఏడాది నుంచి పలుమార్లు ప్రభుత్వానికి వినతులు సమర్పించిన స్పష్టమైన స్పందన ప్రభుత్వం నుంచి రాలేదన్నారు. దీపావళి పండుగకు ముందు బంద్ చేసినప్పుడు ప్రభుత్వం 2023-24 విద్యాసంవత్సరానికి 1200 కోట్ల విడుదల చేస్తామని హామీ ఇచ్చిందని, దసరా ముందు 600 కోట్లు, దీపావళికి ముందు 600 కోట్లు ఇస్తామని తెలిపారని కానీ వాస్తవానికి దీపావళి ముందు కేవలము 250 కోట్లు మాత్రమే విడుదలయ్యాయన్నారు. అసెంబ్లీలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి శ్రీధర్ బాబులు 1200 కోట్లకు మించి ఉన్న బకాయిల విడుదల కోసం రోడ్ మ్యాప్ సిద్ధం చేస్తామని హామీ ఇచ్చారని, ఇప్పటివరకు ఆ రోడ్ మ్యాప్ ను ప్రకటించలేదని, తాము డబ్బులు అడిగితే "మీరు నడవగలిగితే నడపండి - లేదంటే మూసీ వేయండి "అని చెబుతున్నారని, అధికారులు కూడా అసహాయంగా ఉన్నారన్నారు. అందువల్ల తెలంగాణ రాష్ట్ర విద్యార్థుల తరపున తాము మరొకసారి ముఖ్యమంత్రిని తెలంగాణ ప్రభుత్వాన్ని వేడుకుంటున్నామని 2021-22, 2222-23,2023-24 అలాగే 2024-25 విద్యా సంస్థలకు సంబంధించిన బకాయిలను వెంటనే విడుదల చేయాలని వేడుకుంటున్నామన్నారు. ప్రభుత్వం తక్షణమే 900 కోట్లను విడుదల చేసి మిగతా మొత్తాల విడుదలకు స్పష్టమైన రోడ్ మ్యాప్ ను ప్రకటించాలని ప్రభుత్వము ఈ హామీ ఇస్తేనే తాము ఎబంద్ను తక్షణం విరమించుకోవడానికి సిద్ధంగా ఉన్నామన్నారు . లేకపోతే తమ నిరసన కొనసాగుతుందని, ప్రభుత్వం విద్యార్థుల భవిష్యత్తుతో ఆటలాడుతోందని ఇది ఇక కొనసాగలేని పరిస్థితి అని అన్నారు. దయచేసి మేమందరం మరోసారి విజ్ఞప్తి చేస్తున్నామని బకాయిలను వెంటనే విడుదల చేయాలని లేని పక్షంలో తాము కాలేజీలను నడపలేమని వారు స్పష్టం చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో కాకతీయ విశ్వవిద్యాలయం డిగ్రీ అండ్ పీజీ కాలేజీ అసోసియేషన్ అధ్యక్షుడు పి ఉపేందర్ రెడ్డి, టీపీడీఎంఏ స్టేట్ రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ మెంబర్ నరసయ్య, ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా అధ్యక్షుడు రమణ, సీనియర్ కరస్పాండెంట్ భూమేష్, ఇంకా పి మల్లేష్, ఎన్ . చంద్రమోహన్, పి శ్రీధర్ రావు, ఎన్ విజయ్ కుమార్ మనోహర్ రెడ్డి, శ్రీకర్. వివిధ కళాశాల అధ్యాపక బృందాలు పాల్గొన్నారు.

# బ్యాంక్ లింకేజీ ప్రక్రియ పూర్తి చేయాలి

**జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే**



**కొమురం భీం జిల్లా ప్రతినిధి నవంబర్ 04 ప్రజా జ్యోతి :** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లాలో బ్యాంకు లింకేజీ ప్రక్రియ 100 శాతం పూర్తి చేయాలని కొమురం భీం జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే అన్నారు కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవనం సమావేశం మందిరంలో సెర్ప్ పి.ఎం. సుధాకర్, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి దత్తారాం లతో కలిసి సెర్ప్ డి.పి.ఎం.లు, ఎ. పి. ఎం.లు, సి సి లతో బ్యాంకు లింకేజీ, స్త్రీ నిధి రుణాలు, యు డి ఐ డి పెన్షన్, నూతన గ్రూపులో ఏర్పాటు అంశాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కొమరం భీమ్ జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లాలో బ్యాంకు లింకేజీ లక్ష్యాన్ని 100 శాతం పూర్తి చేయాలని, స్త్రీ నిధి రుణ లక్ష్యాన్ని సాధించాలని తెలిపారు. రుణాల రికవరీ ప్రక్రియను డిసెంబర్ మాసంలోగా పూర్తి చేయాలని తెలిపారు. ప్రభుత్వం స్వయం సహాయక సంఘాల మహిళలకు ఇందిరా మహిళా శక్తి పథకం క్రింద కోళ్ల పెంపకం, డైరీ ఫారం ఏర్పాటు, చేపల పెంపకం, సోలార్ విద్యుత్ యూనిట్ ఏర్పాటు, క్యాంటీన్ నిర్వహణలతో వ్యాపార అభివృద్ధికి ప్రోత్సహిస్తుందని, స్వయం సహాయక సంఘాలు ఆర్థికంగా బలోపేతం చేసేందుకు అనేక చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. నూతన స్వయం సహాయక సంఘాలు ఏర్పాటుచేసి వారికి రుణ సదుపాయాన్ని కల్పించి అభివృద్ధి చెందేందుకు అవకాశం కల్పించడం జరుగుతుందని తెలిపారు. ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు, ఆర్థికంగా వెనుకబడిన సంఘ సభ్యులకు 50 వేల వరకు మండల సమాఖ్య నుండి రుణాలు అందించాలని తెలిపారు. స్వయం సహాయక సంఘాల బలోపేతం కొరకు డి.పి.ఎం.లు, ఎ. పి. ఎం.లు, సి సి లు సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు కార్యక్రమంలో ప్రాజెక్టు మేనేజర్లు, సహాయ ప్రాజెక్టు మేనేజర్లు, కమ్యూనిటీ కోఆర్డినేటర్లు తదితరులు పాల్గొన్నారు



# పత్తి రైతుల సమస్యలపై జిల్లా కలెక్టర్‌కి యువజన కాంగ్రెస్ వినతి

**ఆసిఫాబాద్ నవంబర్ 4 ప్రజా జ్యోతి:** పత్తి రైతుల గొంతు కోసే ప్రయత్నం చేస్తున్న సీసీఐ (కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా) అవలంబిస్తున్న దుర్మార్గపు విధానాలను వ్యతిరేకిస్తూ ఈరోజు జిల్లా కలెక్టర్ కి యువజన కాంగ్రెస్ నేతలు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ, ఆగస్టులో కేంద్ర ప్రభుత్వం పత్తిపై ఉన్న దిగుమతి సుంకాన్ని పూర్తిగా రద్దు చేయడంతో దేశీయ వ్యాపారులు భారీ మొత్తంలో విదేశీ పత్తిని దిగుమతి చేసుకున్నారని, దీని ఫలితంగా దేశీయ పత్తికి డిమాండ్ గణనీయంగా తగ్గిపోయిందని తెలిపారు. ఈ కారణంగా సీసీఐ పత్తి కొనుగోళ్లలో అనేక అడ్డంకులు సృష్టించి రైతులను తీవ్రంగా ఇబ్బంది పెడుతోందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే, యూరియా సరఫరాలో కేంద్రం తీసుకున్న విధానాల వలన రైతులు ఇతర ఖరీదైన కాంప్లెక్స్ ఎరువులు వినియోగించాల్సి వచ్చి పంట పెట్టుబడులు భారీగా పెరిగాయని పేర్కొన్నారు. ఇటీవలి అకాల వర్షాల ప్రభావంతో పంట దిగుబడి తీవ్రంగా పడిపోయిందని, దీనికి తోడు సీసీఐ కొనుగోళ్లలో జాప్యం రైతులను పూర్తిగా నష్టపరిచే పరిస్థితి సృష్టించిందని తెలిపారు. సీసీఐ తక్షణమే తన వైఖరిని మార్చుకొని, గతంలో ఉన్న విధానంలోనే పత్తి కొనుగోళ్ల ప్రారంభించకపోతే రైతులు తీవ్ర ఆందోళన చేపట్టక తప్పదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ ఆసిఫాబాద్ నియోజకవర్గ అధ్యక్షులు ఇనుకొండ కమల్ నాథ్ రెడ్డి, ఖైర్గాం మాజీ సర్పంచ్ మానేం కార్తీక్, కొమురవెల్లి మాజీ సర్పంచ్ పెద్దింటి శ్రీకాంత్, యువజన కాంగ్రెస్ అసెంబ్లీ కోఆర్డినేటర్ ఎలగల సాయికుమార్, సంద అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# గుడెంఘాట్‌లో కమ్యూనిటీ షెడ్ నిర్మాణానికి భూమిపూజ

**ఆసిఫాబాద్ నవంబర్ 04 ప్రజా జ్యోతి:** ఆసిఫాబాద్ మండలం తుంపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని గుడెంఘాట్ గ్రామంలో కమ్యూనిటీ షెడ్ నిర్మాణ పనులు మంగళవారం కాంగ్రెస్ పార్టీ ఆసిఫాబాద్ మండల అధ్యక్షులు మసాదే చరణ్ భూమిపూజతో ప్రారంబించారు కమ్యూనిటీ షెడ్ నిర్మాణానికి కొబ్బరికాయ కొట్టి శుభారంభం చేసినరు ఆసిఫాబాద్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మసాదే చరణ్, మాట్లాడుతూ ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, గ్రామ ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకొని కమ్యూనిటీ షెడ్ నిర్మాణం చేపట్టినట్టు తెలిపారు. గ్రామాభివృద్ధి కోసం కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుందని వారు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమం మాజీ ఎంపీపీ బొమ్మేనా బాలేశ్వర్ గౌడ్, మల్లేష్. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, ప్రజాప్రతినిధులు, గ్రామస్థులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# సిర్పూర్[టి]లో శ్రీ సిద్ధ టోంకిని హనుమాన్ 24వ మహా పాదయాత్ర

**భక్తులకు ఎలాంటి అనారోగ్య సమస్యలు తలెత్తకుండా మెడి కల్ ఆఫీసర్ నవత ఆధ్వర్యం లో మెడికల్ క్యాంప్**

**ఎలాంటి అవాంఛనీయ దుర్ఘ టనలు చోటుచేసుకోకుండా సర్కిల్ ఇన్స్పెక్టర్ సంతోష్ కుమార్ ఆధ్వర్యంలో భారీ పోలీస్ బందోబస్తు**

**పాల్గొన్న నియోజకవర్గ ఎస్సై లు, సిబ్బంది బెటాలియన్ పోలీస్**









**సిర్పూర్ (టి) నవంబర్ 4, ప్రజా జ్యోతి న్యూస్:** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్(టి) మండలంలోని శ్రీసిద్ధ టోంకిని హనుమాన్ మహా పాద యాత్ర ప్రతి ఏటా కార్తీకమాసం రెండో మంగళవారం జరుగుతుం ది.ఈ పాదయాత్ర కాగజ్నగర్లోని రామ్ మందిర్ నుండి ప్రారంభమై సిర్పూర్(టి) మీదుగా శ్రీ సిద్ధ టోంకిని హనుమాన్ ఆలయానికి పాదయాత్ర ద్వారా భక్తులు చేరు కుంటారు. 24వ శ్రీ సిద్ధ టోంకుని హనుమాన్ మహా పాదయాత్రకు జిల్లా నలుమూలలతో పాటు వివి ధ జిల్లాలు మరియు మహారాష్ట్ర నుండి భక్తులు అధిక సంఖ్యలో కొన్నారు.ప్రత్యేక ప్రార్థనలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు. పాద యాత్రకు వచ్చిన 50వేల మందికి ఆలయ ట్రస్ట్ ఆధ్వర్యంలో అన్న దానం,త్రాగు నీటితో పాటు అన్ని వసతులు కల్పించారు. వచ్చిన భక్తులకు అనారోగ్య సమస్యలు తలెత్తకుండా లోన్వెల్లి ప్రాథమిక ఆసుపత్రి మెడికల్ ఆఫీసర్ డాక్టర్ నవత ఆధ్వర్యంలో మెడికల్ క్యాం పు ఏర్పాటు చేసి అంబులెన్సులు అందుబాటులో ఉంచారు.భక్తుల కు ఎలాంటి అవాంఛనీయ దుర్ఘట నలు చోటు చేసుకోకుండా కౌటాల సిఐ సంతోష్ కుమార్ ఆధ్వర్యం లో నియోజకవర్గ ఎస్సైలు,సిబ్బం ది,బెటాలియన్ పోలీసులను మోహరించి కట్టుదిట్టమైన భద్రత కల్పించారు.ఈ కార్యక్రమంలో మెడికల్ సిబ్బంది,పోలీస్ సిబ్బంది అంబులెన్స్ సిబ్బంది పాల్గొన్నారు

# సీసీఐ పత్తి కొనుగోలు నిబంధనలు రద్దు చేయాలనీ కలెక్టర్‌కు వినతి



**ఆసిఫాబాద్, నవంబర్ 4 ప్రజా జ్యోతి:** సీసీఐ (కాటన్ కార్పొరేషన్ అఫ్ ఇండియా) పత్తి కొనుగోలు నిబంధనపై ఆందోళన వ్యక్తం చేస్తూ, బీసీ యువజన సంఘం జిల్లా అధ్యక్షులు ఆవిడపు ప్రణయ్ జిల్లా కలెక్టర్ వెంకటేష్ దౌత్రేకి వినతిపత్రం అందజేశారు. వినతిపత్రంలో, పత్తి ఎకరాకు ఏడు క్వింటాళ్లు మాత్రమే కొనాల్సిన ప్రస్తుత నిబంధనను రద్దు చేసి, గతంలో ఉన్న విధానం ప్రకారం ఎకరాకు 12 క్వింటాళ్లు పత్తి కొనుగోలు చేయాలని కోరారు. ప్రణయ్ తెలిపారు, రైతులు ఆరు కాలం కష్టపడి పండించిన పంటపై ప్రకృతి పరిస్థితులు, మరోవైపు సీసీఐ కొనుగోలు పరిమితులు కారణంగా తీవ్ర ఆందోళనలో ఉన్నారు. పాత విధానంలో ఎకరాకు 12 క్వింటాళ్లు కొనుగోలు చేసేవారని, ఇప్పుడు ఏడు క్వింటాళ్లు మాత్రమే కొని మిగతా పత్తిని ప్రైవేట్ వ్యాపారులకు అమ్మాల్సి వస్తోంది. దీనివల్ల రైతులు క్వింటాలకు 2,000కు పైగా నష్టపోవడానికి అవకాశం ఉంది అని పేర్కొన్నారు. వినతిపత్రంలో ప్రభుత్వం వెంటనే ఈ నిబంధనను రద్దు చేసి, యథావిధంగా ఎకరాకు 12 క్వింటాళ్లు పత్తి కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీసీ యువజన సంఘం నేతలు మెంగ్రే ఆకాష్, మేకర్తి అరుణ్, పిప్పిరి సమ్మన్నా, దాడి శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్లాంటేషన్ రక్షణ నిమిత్తం ఏర్పాటు చేసిన సోలార్ బ్యాటరీని దొంగలించిన గుర్తు తెలియని వ్యక్తులు



య**సిర్పూర్ (టి) నవంబర్ 4, ప్రజా జ్యోతి న్యూస్:** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్(టి) మండల కేంద్రంలోని ఫారెస్ట్ రేంజ్ పరిధిలో ప్లాంటేషన్ రక్షణ నిమిత్తం ఏర్పాటు చేసిన సోలార్ బ్యాటరీని గుర్తు తెలి యని వ్యక్తులు దొంగలించినట్లు ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ మోహన్ రావు తెలిపారు.వెంటనే విషయా న్ని ఉన్నతాధికారులకు తెలియ జేయగా కవ్వాల్ టైగర్ రిజర్వ్ నుండి డాగ్ స్క్వాడ్ బృందాన్ని పంపించారని అన్నారు.డాగ్ స్క్వాడ్ బృందం నేరస్థుల కోసం వెతుకగా అవి దుబ్బగూడ,నవె గాం గ్రామాల వైపు చూపెట్టడం జరిగిందని అన్నారు.త్వరలోనే నేరస్థులను గుర్తించి వారిపై చట్ట ప్రకారం కఠిన చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని అటవీశాఖ సెక్షన్ అధికారి మోహన్ రావు తెలిపారు. రేపటి నుండి వారం రోజుల పాటు డాగ్ స్క్వాడ్ బృం దం సిర్పూర్(టి) లోనే ఉంటుం దని అన్నారు.అటవీ ప్రాంతంలో వివిధ నేరాలకు సంబంధించిన నేరస్థులను గుర్తించడానికి తనిఖీ లు ముమ్మరం చేస్తున్నామని తెలిపారు.అదేవిధంగా దుబ్బ గూడ,నవెగాం గ్రామాల్లో అవగా హన సదస్సు వహించామని అన్నారు.ఈ కార్యక్రమంలో డాగ్ స్క్వాడ్ ఇంచార్జ్ అనిల్ మరియు వాచర్లు పాల్గొన్నారు.



# భక్తుల సౌకర్యార్థం పూర్తి స్థాయిలో ఏర్పాట్లు చేయాలి

- ✦ నేడు కార్తీక పౌర్ణమి
- ✦ లక్షలాదిమంది భక్తులు తరలివచ్చే అవకాశం
- ✦ జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**దండేపల్లి,నవంబర్ 4( ప్రజాజ్యోతి):** రెండవ అన్నవరంగా పేరుగాంచిన జిల్లాలోని దండేపల్లి మండలం గూడెం శ్రీ రమా సహిత సత్యనారాయణ స్వామి ఆలయంలో కార్తీక పౌర్ణమి సందర్భంగా బుధవారం రోజున భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పూర్తి స్థాయిలో ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. మంగళవారం ఆలయ ఈ.ఓ. శ్రీనివాస్ తో కలిసి సత్యనారాయణ స్వామిని దర్శించుకుని కార్తీక పౌర్ణమి సందర్భంగా ఆలయంలో చేపట్టిన ఏర్పాటులను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ కార్తీక పౌర్ణమి సందర్భంగా ఆలయానికి దాదాపు 1 లక్ష మంది వరకు భక్తులు వచ్చే అవకాశం ఉన్నందున పోలీసు బందోబస్తు, త్రాగునీరు, భారీకేడ్లు, ప్రత్యేక ఏర్పాట్లు చేయడం జరుగుతుందని, అగ్నిమాపక శాఖ ఆధ్వర్యంలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావు లేకుండా అగ్నిమాపక వాహనాన్ని అందుబాటులో ఉంచాలని తెలిపారు. పారిశుద్ధ్య నిర్వహణ పకడ్బందీగా చేపట్టాలని అధికారులకు సూచించారు. భక్తులకు అవసరమైన పూజా స్థలం, సిబ్బంది అందుబాటులో ఉన్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# పెందోర్ శ్యాంరావు పటేల్ వర్ధంతి సందర్భంగా సేవా కార్యక్రమం

**ఆసిఫాబాద్ నవంబర్ 04 ప్రజా జ్యోతి:** సాకడ (శ్యాంరావు గూడ) గ్రామ వాస్తవ్యులు, గ్రామ పెద్దలు శ్రీ పెందోర్ శ్యాంరావు పటేల్ కు 3వ వర్ధంతి సందర్భంగా మంగళవారం కెరమెరి మండల కేంద్రంలోని ప్రాథమిక ప్రభుత్వ ఆసుపత్రిలో ఉన్న రోగులకు మరియు సాకడ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు పండ్లు, ఫ్రూటీ బాటిల్స్ పంపిణీ చేశారు. ఈ సేవా కార్యక్రమాన్ని పెందోర్ శ్యాంరావు పటేల్ సేవా సమితి ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమానికి కెరమెరి ఎస్సై మధుకర్ ముఖ్య అతిథిగా హాజరై, మాట్లాడుతూ పెందోర్ శ్యాంరావు పటేల్ సేవా సమితి చేపడుతున్న సేవా కార్యక్రమాలు అభినందనీయమని అన్నారు. యువత సమాజ సేవలో ముందుకు రావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సేవా సమితి వ్యవస్థాపకులు పెందోర్ శ్రీనివాస్, మాజీ ఎంపీపీ పెందోర్ మోతిరాం, మాజీ ఎంపీటీసీ ఇఫ్తేకర్, మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ పెందోర్ ఆనందరావు, బీజేపీ మండల అధ్యక్షుడు సెడ్మకి తుకారాం, సీఐటియు మండల కన్వీనర్ కుటికెల ఆనందరావు, ఎంఆర్పీఎస్ అధ్యక్షుడు వెంకటేష్, సేవా సమితి సభ్యులు కుంరం దేవేందర్, కుంరం దిందర్, రాంచందర్, ప్రకాష్ వాసకే, ముజ్జు, రాందాష్, గాయక్వాడ్ రాజేష్, ప్రభాస్, తుకారాం తదితరులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో పెందోర్ శ్యాంరావు పటేల్ సేవా సమితి వ్యవస్థాపకులు పెందోర్ శ్రీనివాస్, మాజీ ఎంపీపీ పెందోర్ మోతిరాం, మాజీ ఎంపీటీసీ ఇఫ్తేకర్, మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ పెందోర్ ఆనందరావు, బీజేపీ మండల అధ్యక్షుడు సెడ్మకి తుకారాం, సీఐటియు మండల కన్వీనర్ కుటికెల ఆనందరావు, ఎంఆర్పీఎస్ అధ్యక్షుడు వెంకటేష్, సేవా సమితి సభ్యులు కుంరం దేవేందర్, కుంరం దిందర్, రాంచందర్, ప్రకాష్ వాసకే, ముజ్జు, రాందాష్, గాయక్వాడ్ రాజేష్, ప్రభాస్, తుకారాం తదితరులు ఉన్నారు.

# హెచ్.పీ గ్యాస్ ఇంటింటి సంబరాలోభాగంగా హనుమాన్ పాదయాత్ర భక్తులకు పండ్లు,వాటర్ బాటిల్ పంపిణీ

**హెచ్.పీ గ్యాస్ డీలర్ మొహమ్మద్ ఖుర్షీద్ హుస్సేన్**




**సిర్పూర్(టి) నవంబర్ 4 ప్రజా జ్యోతి న్యూస్:** కొమురం భీం అసిఫాబాద్ జిల్లా సిర్పూర్ (టి) మండలంలోని హెచ్.పీ గ్యాస్ ఏజెన్సీలో గ్యాస్ ఇంటింటి సంబరాలో భాగంగా మహా పాదయాత్ర వచ్చిన భక్తుల కొరకు పండ్లు, వాటర్ బాటిల్ లు పంపిణీ చేసిన హెచ్.పీ గ్యాస్ డీల ర్ మొహమ్మద్ ఖుర్షీద్ హుస్సేన్ భక్తులకు హెచ్.పీ గ్యాస్ ఇంటింటి సంబరాలపై అవగాహన కల్పిం చారు.అనంతరం హెచ్.పీ గ్యాస్ కిల్లర్ మొహమ్మద్ ఖుర్షీద్ హుస్సే న్ మాట్లాడుతూ!రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న గ్యాస్ వినియోగదా రులకు హెచ్.పీ గ్యాస్ ఇంటింటా సంబ రాలో భాగంగా గ్యాస్ స్టవ్ కొను గోలు పై లక్కీ డ్రా తీయడం జరు గుతుందని అన్నారు.స్టవ్ కొను గోలు చేస్తే లక్కీ కూపన్ తో పాటు రెండు స్క్రాచ్ కార్డు లు ఇవ్వడం జరుగుతుందని అన్నారు. ఈ కార్డులను స్క్రాచ్ చేస్తే అప్రన్ తో పాటు 10 గ్రాముల సిల్వర్ ఉందని అన్నారు.దాంతోపాటు లక్కీలో 100 కుక్కర్లు, 25 గ్రీన్ చీఫ్ డైనింగ్ సెట్స్,14 ఐదు గ్రాముల గోల్డ్ కాయిన్లు, పది వాషింగ్ మిషన్లు, పది కలర్ టీవీలు,5స్కూటీలు,ఉన్నాయని అన్నారు.ఈ లక్కీడ్రా కూపన్ లు గ్యాస్ వినియోగిస్తున్న వినియో గదారులకు కొత్త స్టవ్ కొనుగోలు చేయడంపై ఇవ్వడం జరుగు తుందని లక్కీ డ్రా లో విజేతగా నిలిచిన గ్యాస్ వినియోగ దారు లకు పైన తెలిపిన డ్రా లో ఉన్న ఆ ప్రాన్, 10 గ్రాముల సిల్వర్,100 కుక్కర్లు,25 గ్రీన్ చీఫ్ డైనింగ్ సెట్స్,5 గోల్డ్ కైన్ లు,10 వాషింగ్ మిషన్ లు,10 కలర్ టీవీలు,5 స్కూటీలు,రాష్ట్రవ్యాప్తంగా ఉన్న గ్యాస్ వినియోగదారులకు హెచ్.పీ గ్యాస్ ఇంటింట సంబ రాలో భాగంగా లక్కీలో విజేతగా నిలిచిన వినియోగదారులకు అందజేయడం జరుగుతుందని గ్యాస్ వినియోగ దారులు కొత్త స్టావ్ లు కొనుగోలు చేయాలని, కొత్త స్టవ్ కావాల్సిన గ్యాస్ విని యోగదారులు హెచ్.పీ గ్యాస్ ఏజెన్సీలో సంప్రదించాలని హెచ్పీ గ్యాస్ డీలర్ మొహమ్మద్ ఖుర్షీద్ హుస్సేన్ తెలిపారు.

# నిర్మల్ మెప్మాలో మాయ లేడి.?

**ఆదిలాబాద్ బ్యూరో, నవంబర్ 4, (ప్రజా జ్యోతి):** మాయ మాటలు చెప్పి జనాల ను మోసం చేయడంలో సిద్ధహ స్తులు కొంత మంది రిసోర్స్ ప ర్సన్ లు .. ఇప్పటికే స్త్రీనిధి వి షయం లో మహిళా సంఘాల కు రుణాలు అందజేసి తిరిగి వ సూలు చేసి సొంతానికి వాడు కున్న వారు ఎందరో ఉన్నారు. ఇప్పటికే నిర్మల్ పట్టణంలో దా దాపు 3 కోట్లకు పైగా బకాయి లు పేరుకు పోయాయి. వసూ లు విషయం లో తిరిగి తిరిగి వేసారి పోయినా స్త్రీ నిధిసి బ్బంది జిల్లా కలెక్టర్ ను ఆశ్ర యించినట్లు తెలిసింది. పదే పదే సిబ్బంది జిల్లా కలెక్టర్ , అ దనపు కలెక్టర్ లను కలవడం తో సంబంధిత ఆర్పీలపై చర్య లు తీసుకోవాలని మెప్మా సి బ్బందిని పురమాయించారు. మునిసిపల్ స్థాయిలో అమలు చేసే అధికారి మునిసిపల్ కమీ షనర్ ఇట్టి విషయంలో చర్య లు తీసుకోవాలని కమీషనర్ కి లేఖ పంపినట్టు సమాచారం. కానీ కమీషనర్ లు ఇట్టి విష యంలో ఎలాంటి ప్రగతి చూప క పోవడంతో జిల్లా అధికారు లు డి.ఎం.సి. మెప్మా పై ఒత్తిడి తీసుకువచ్చి కేసు నమోదు చే యాలని సూచించారని చర్చ జరుగుతోంది.ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు నిర్మల్ పట్టన పోలీస్ స్టేషన్ లో కేసు నమో దు చేయడం జరిగింది. ఇందు లో మొత్తం ఆయిదు గురు ఆ ర్పీలు ఉన్నారు. వారి బకాయి లు దాదాపు 70 లక్షల పై మా టే. నమోదు చేసిన కేసులో ఎ లాంటి ప్రగతి లేకపోవడం తో ఇందులో నుండి ఒకరు మరో అడుగు ముందుకేసి బ్యాంకు లలో కుంభ కోణానికి శ్రీకారం చుట్టారు. ముఖ్యంగా మైనారి టీ మహిళలను లక్ష్యంగా చేసు కొని రుణాలు ఇప్పించి డబ్బు లు వసూలు చేశారని జిల్లా అ ధికారులకు ఫిర్యాదులు అందా యి. ముఖ్యంగా యునైటెడ్ బ్యాంకు అఫ్ ఇండియా అధికా రులు, హెచ్.డి.ఎఫ్.సి. అధి కా రులు, స్వర్ణ గ్రామానికి చెందిన ఓ మహిళా తన ఫోటో ఆధార్ కార్డు తీసుకొని సంతకం ఫోర్జరీ చేసి ఋణం పొందారని ఫిర్యా దులు అందాయి.వారి ఫిర్యా దు మేరకు జిల్లా అధికారులు విచారణకు ఆదేశించి, మునిసి పల్ కమీషనర్ ను విచారణ అ ధికారిగా , డి.ఎం.సి. మెప్మా ను ప్రేజెంటింగ్ అధికారిగా నియ మించి విచారణ చేపట్టారు. వి చారణలో విస్తు పోయే నిజా లు బయటకు వచ్చినట్టు విశ్వ సనీయ సమాచారం. ఒక్కయు నైటెడ్ బ్యాంకు అఫ్ ఇండియా లో ఒక్క గ్రూప్ లో 17 లక్షల 25 వేలు వాడుకున్నట్టు తేలిం ది. అదే విధంగా హెచ్. డి. ఎ ఫ్.సి. బ్యాంకు పరిధిలో 10 గ్రూపుల నుండి 40 లక్షల వర కు వాడుకున్నట్టు తేలడంతో విచారణ నివేదికను జిల్లా ఉ న్నతాధికారులకు సమర్పించా రు. కొన్నాళ్ల తర్వాత జిల్లా అ ధికారులు అట్టి మాయ లేడిని విధుల నుండి తప్పించారు. అసలు మహిళా సంఘాల ని ధులు ఏ విధంగా కాజేశారు అ నే విషయం పై విస్తుపోయే ని జాలు బయటకొచ్చాయని తె లిసింది. ముస్లిం మైనారిటీ అ మాయక మహిళలను కూడ గట్టి వారి పేరున బ్యాంకు లో ఇప్పించి, వారికి మాయా మా టలు చెప్పి తనకు అవసరం ఉందని, ఈ డబ్బులు తనకు అవసరం ఉందని, మీ వద్ద నే ను ప్రామిసరీ నోట్ రాసి ఇస్తా నని చెప్పి లక్షలు కాజేశారని వి చారణలో తేలింది. అమాయక మహిళలు మాటలు నమ్మి బ్యాంకు నుండి పొందిన 20 ల క్షల ఋణంలో 17 లక్షల 25 వేలు అమెకి తిరిగి ఇచ్చేశారు. ఇంత వరకు కథ సుఖంగానే జ రిగినా బ్యాంకుకి ఋణం తిరిగి చెల్లింపులు లేక బ్యాంకు అధి కారులు క్షేత్ర స్థాయిలో విచా రించగా అసలు నిజం బయట కొచ్చింది. మెప్మాలో రిసోర్స్ ప ర్సన్ గా విధులు నిర్వహిస్తున్న సైరాభాను ఆమె కొడుకు కి అ ప్పు ఇచ్చినట్టు ప్రామిసరీ నోట్ రాయించి సాక్షి సంతకం ఆమె పెట్టి జనాల సొమ్ముతో లక్షల సొమ్ము కాజేశారు. ప్రస్తుతం ఆ మెకి డబ్బులు ఇచ్చిన మహిళ లు తమకేమి తెలియదని బ్యాంకు ఋణం ఇప్పించింది ఆమె కాబట్టి ఆమె తిరిగి చెల్లి స్తుందని నమ్మినట్టు విచారణ లో వెల్లడి అయినట్టు సమాచా రం. ఈ రెండు బ్యాంకులలో 60 లక్షలు కాగా, స్త్రీనిధిలో మ రో 40 లక్షల వరకు ఈమె వా డు కున్న వివాదం పోలీస్ స్టేష న్ లో కేసు నమోదు అయింది. విచారణ సమయం లో కూడా ఆమె అధికారులపై దురుసుగా ప్రవర్తించినట్టు తెలిసింది. ము నిసిపల్ కమీషనర్ బ్యాంకు అ ధికారులే ముందే మెప్మా సీని యర్ అధికారి పై నోరు జార డం, నేను వాడుకున్నాను నా దగ్గర డబ్బులు ఉన్నప్పుడు చెల్లిస్తానంటూ దురుసుగా వ్య వహరించి నట్టు తెలిసింది. ఏ ది ఏమైనా ఇలాంటి మాయ లే డిల తో మహిళా సంఘాలు జాగ్రత్తగా ఉండాలని అధికా రు లు కోరుతున్నారు. మహిళా సంఘాల పర్యవేక్షణ కోసం వార్డు స్థాయి నుండి జి ల్లా స్థాయి వరకు అధికారులు పని చేస్తుటారు. ఇంతటి నిధు లు దుర్వినియోగం అవుతున్న అధికారులకు ఎందుకు తెలి యడం లేదు



# ఘనంగా మీసేవ ఫార్మేషన్ డే వేడుకలు

**కాసిపేట నవంబర్ 4 (ప్రజా జ్యోతి):** కాసిపేట మండల కేంద్రంలో డిప్యూటీ తాసిల్దార్ అంజయ్య సమక్షంలో ఘనంగా మీసేవ ఫార్మేషన్ డే వేడుకలను మంగళవారం కాసిపేట మండల కార్యాలయంలో సిబ్బందితో కలిసి ఘనంగా నిర్వహించారు కేక్ కట్ చేసి వేడుకలను జరుపుకున్నారు. ఈ సందర్భంగా డిప్యూటీ తాహసిల్దార్ అంజయ్య మాట్లాడుతూ మీ సేవల ద్వారా ఇటు ప్రజలకు, అటు ప్రభుత్వంకు అనుసంధాంగా ఉంటూ ప్రజల అవసరాలను తీర్చడంలో గొప్పగా పనిచేస్తున్నాయని కొనియాడారు. ఈ యొక్క కార్యక్రమంలో మంచిర్యాల జిల్లా మీసేవ జాయింట్ సెక్రెటరీ జాడి జనార్ధన్ మీ సేవ యజమానులు పాల్గొన్నారు.

# మహా పాదయాత్ర సందర్భంగా మెడికల్ ఆఫీసర్ డాక్టర్ నవత దేశాల మేరకు 108 టీం స్పెషల్ డ్యూటీ

**జిల్లా మేనేజర్ మెరుగు నరేష్ యాదవ్,మెడికల్ టెక్నీషియన్ అజయ్,పైలెట్ శ్రవణ్ గోపాల్ అంబులెన్స్ లు అందుబాటులో ఉంచారు**

**మెడికల్ క్యాంపులో హెల్త్ ఎడ్యుకేటర్లు శరణ్య,ప్రశాంత్, భూదేవి ప్రజలకు సేవలు అందించారు**

**సిర్పూర్ (టి) నవంబర్ 4 ప్రజా జ్యోతి న్యూస్:** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్ (టి) మండలంలోని శ్రీ సిద్ధ టోంకిని హనుమాన్ 24వ మహా పాదయాత్ర సందర్భంగా మెడికల్ అధికారిని డాక్టర్ నవత ఆదేశాల మేరకు 108 అంబులెన్స్ టీం జిల్లా మెరుగు నరేష్ యాదవ్ ఆధ్వర్యంలో మెడికల్ టెక్నీషియ న్ అజయ్ కుమార్, పైలెట్ శ్రవణ్ కుమార్,గోపాల్ ముందు జాగ్రత్త చర్యలు భాగంగా 108అంబులె న్స్ అందుబాటులోఉంచిస్పెషల్ డ్యూటీ లు నిర్వహించారు.అదే విధంగా భక్తుల ఆరోగ్యం క్షీణించ కుండా అనారోగ్యాలు తలెత్త కుం డా ముందస్తు చర్యలో భాగంగా ప్రజల ప్రాణ రక్షణ కొరకు మెడికల్ ఆఫీసర్ డాక్టర్ నవత అందు బాటులో ఉండి సిబ్బంది హెల్త్ ఎడ్యు కేటర్ శరణ్య, ప్రశాంత్, భూదేవి,ఆశ వర్కర్లతో కలిసి మెడికల్ క్యాంపు నిర్వహించారు. భక్తులకు అత్యవసర సేవలు అందించారు.ఈ కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ డాక్టర్ నవత, సిబ్బంది 108 అంబులెన్స్ టీం సిబ్బంది పాల్గొన్నారు.

